ప్రజాశక్తి

Vol. 2, no. 67

(Mar. 12, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 67

(Mar. 12, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 12—3—47 బుధవారం [సంచిక 37

మదరాసు మంత్రివర్గ సమస్య

మార్చి 21 కి గాని తేలదట

మదరాసు, మార్చి 11

కాంగ్రెస్ అధ్యక్షుడు, మదరాసు మంత్రివర్గ నిర్మాణ సమస్యను సామరస్యంతో పరిష్కరించాలని ఈరోజు కూడ ప్రయత్నించారు. అన్నిగ్రూపులతోను సంప్రదించారు. రాత్రి జరిగేపార్టీసభలోను ఇదేప్రయత్నం చేస్తారు.

అంత్యనిర్ణయం మటుకు, కృపలానీ తిరువాంకూరునుంచి తిరిగివచ్చినప్పుడు మార్చి 21 న గాని తేలదనితెలుస్తున్నది.

తమిళనాడ్ నాయకుల విడుదల: అరెస్టు

మదరాసు, మార్చి 10

తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఎం. ఆర్. వెంకట్రామన్, మద్రాసురాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి పి.బాలచంద్ర మీనన్, మధురకార్మిక నాయకుడు, అడ్వొకేటుఅయిన కె. ఎస్. రామస్వామిఅయ్యంగార్లను మధుర కుట్రకేసులో ఇదివరకు ప్రాసిక్యూషను అరెస్టుచేశారు. వారిపై ఛార్జిషీటు పెట్టడానికి అవకాశంలేక వారిని నేడు విడుదల చేశారు.

కాని, ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద వెనువెంటనే అరెస్టు చేసి వారిని వెల్లూరు తీసుకుపోయారు.

పంజాబు విభజన

సిక్కుల సమ్మతి, లీగు వైముఖ్యం

కాంగ్రెస్ లీగు నాయకుల ప్రకటనలు

లాహోరు, మార్చి 10

ముస్లింలీగునాయకుడు ఫిరోజ్‌ఖాన్‌నూన్ పంజాబు విభజనగూర్చి కాంగ్రెస్ చేసిన తీర్మానంపై ఇలా అన్నారు:

"సిక్కులు, ముస్లిములు కలిసి సమావేశమై తమ రాజకీయ సమస్య కొక పరిష్కార మార్గం చూచుకోవలసిన సమయం వచ్చింది. వీరిద్దరూ ఒక సమాధానానికివస్తే, తప్పకుండా ఆ సూత్రాన్ని పంజాబు హిందువులు అంగీకరిస్తారు. హిందువులకు, సిక్కులకు, ముస్లింలకు మాతృభూమి అయిన పంజాబు సౌభాగ్యమే మనందరికీ వాంఛనీయం. ఎన్నో శతాబ్దులుగా ఇక్కడ మనం కలిసేఉన్నాము. ఇకమీదకూడా కలిసే ఉండాలి.

సిక్కులు కోరితే విభజనకు అంగీకారం

"సిక్కులలోని అధికసంఖ్యాకులు స్వతంత్రంగా పంజాబు విభజన కావాలని కోరితే, వారి న్యాయమైన కోర్కెలను సంతృప్తి పరచేందుకు ముస్లిములుకూడ సుముఖంగా ఉంటారు.

"పంజాబు ముస్లిములుఇష్టపడరని, అందు కోసం కేంద్రంలో అఖండ హిందూస్థాన్‌కు ఒప్పుకుంటారని ఊహించి కాంగ్రెసు వర్కింగుకమిటీ పంజాబును విభజించాలని తీర్మానించింది. ఇది సిక్కుల సౌకర్యాలను పాటించి చేసినదికాదు.

"తూర్పు పంజాబులో కూడ సిక్కులు నూటికి 38 గ్గురకంటె ఎక్కువలేరు. ముస్లిములు, హిందువులు కూడ అదే దామాషాలో ఉన్నారు. ఇలా విభజనే జరిగితే తూర్పు పంజాబులోని సిక్కులు కూడ కాంగ్రెసుపార్టీ లోనికే క్రమంగా కలిసిపోతారు. పంజాబులోని 33 సిక్కుస్థానాల్లో ఇప్పటికే 8 స్థానాలను కాంగ్రెసు గెలుచుకున్నది. అందుకనే తూర్పు పంజాబును విభజిస్తే అది అఖండ హిందూస్థానంలో భాగంగా ఉంటుందని కాంగ్రెస్ ఆశపడుతున్నది.

"ఏమైనా సిక్కులు ముస్లిములుకలిస్తే తూర్పు పంజాబులోకూడ మెజారిటీఉంటుంది కాబట్టి, ఆ రాష్ట్రం 'బి' గ్రూపులో చేరే అవకాశం లేకపోలేదు."

కాంగ్రెసు తీర్మానానికి లీగు ఒప్పుకోవాలి

కర్నల్ నిరంజన్‌సింగ్ ప్రకటన

అమృతసర్, మార్చి 10

కర్నల్ నిరంజనసింగు (సిక్కునాయకుడు) ఇలా అన్నారు:

"పంజాబుపై కాంగ్రెస్ చేసిన తీర్మానం ఒక పరిష్కార మార్గం సూచించింది. ఇది ప్రయోగించి చూడాలి. వెంటనే దీనిని లీగు అంగీకరిస్తే రాష్ట్రంలో శాంతి ఏర్పడుతుంది."

సిక్కులను హిందువులను కలిపి విభజించాలి

మాస్టర్ తారాసింగు ఇలా అన్నారు:

"విభజన ఎలా జరగాలో కాంగ్రెస్ నిర్ణయించలేదు. ఈ సూత్రాన్ని ముస్లింలీగు అంగీకరించి, హిందూ సిక్కుల జిల్లాలను వేరుపరచాలనే సిక్కు వాంఛను అంగీకరిస్తే మేము సంతోషిస్తాము.

ఆ వేరుపరచిన జిల్లాలలో సిక్కులకు, హిందువులకు ఇప్పుడున్న భూమునంతా ఇవ్వాలి. కేవలం సిక్కులు అధికసంఖ్యతో ఉన్న జిల్లాలను మాత్రమే విభజిస్తే మేము అంగీకరించము."

నిన్నటి చుంద్రిగర్ ప్రకటన సరిగా లేదట

న్యూఢిల్లీ, మార్చి 10

లీగు సభ్యులను సంప్రతింపులకు కాంగ్రెస్ ఆహ్వానించిన విషయంపై తాత్కాలికప్రభుత్వసభ్యుడు చుంద్రిగర్ నిన్న అ.ప్రె. విలేఖరితో కొన్నిమాటలు చెప్పారు. అందులో కాంగ్రెస్ ఆహ్వానాన్ని లీగు అంగీకరించదన్నట్టు చెప్పాడు. అలా తాను చెప్పలేదని, కేవలం ఇష్టాగోష్ఠిలో ఏవో మాట్లాడుకున్నామని చుంద్రిగర్ ఒక ప్రకటన చేశారు.

పంజాబు శాంతి ప్రయత్నాలు

లాహోరు, మార్చి 10

ఇక్కడ 'పట్టణ శాంతిసంఘమొకటి' ఏర్పడింది. ప్రతి పేటలోను దీని శాఖలు ఏర్పడి పనిచేస్తాయి.

పాకిస్తాన్ వ్యతిరేక కార్యాచరణ సంఘం సహాయనిధిని ఏర్పరిచింది. మతకలహాల్లో దెబ్బతిన్నవారి కుటుంబాలకు సాయం చేయడానికి విరాళాలకై వీరు విజ్ఞప్తిచేశారు.

లీగు నాయకులు మందాత్, ఫిరోజ్‌ఖాన్ నూన్ మొదలైనవారు గవర్నరుతో ఈరోజు సంప్రతించారు. శాంతి స్థాపనకు హిందూ సిక్కు నాయకులతో కలిసి తీవ్రంగా పని చేస్తామని చెప్పారు.

రావల్పిండిలో కొట్లాటల ఉద్రుతం

200 చావులు, 400మందికిగాయాలు

లాహోరు, మార్చి 11

రావల్పిండి కంటోన్మెంటులోని సద్దార్ బజారులో కొట్లాటలు బయలుదేరాయి. కర్ఫ్యూ ఉత్తర్వు అమలుపరచారు. రావల్పిండి జిల్లాలో ఇప్పటికి 200 మంది చనిపోయారని, 400 మందికి దెబ్బలు తగిలాయని అనధికార వర్గాల అంచనా. 37 శవాలను మునిసిపాలిటీయే తీసింది. రావల్పిండి పట్టణాన్ని మిలిటరీ పూర్తిగా చుట్టూ కాపలా కాస్తున్నది.

మిలిటరీ గస్తీతిరుగుతున్నది. రావల్పిండి దాపుననున్న ఆరుగ్రామాలు కాలిపోయాయని తెలుస్తున్నది. మతకలహాలు చాల దూరాలకు వ్యాపించాయి. పోలీసులు కొట్లాటలు జరుగుతున్న గ్రామాలపై దాడిచేశారు.

ముల్తాన్‌లో చాలమందిని అరెస్టు చేశారు. షాజాబాదు, మర్రి, ధానేరాల్ ప్రాంతాలకు విమానాలపై మిలిటరీ పంపబడింది.

అమృతసర్ ప్రాంతంలో నిన్నటివరకు కొట్లాటల్లో 140 మంది చనిపోయారు. 275 మంది ఆసుపత్రులలో చేరారు.

లాహోరులో నిన్నంతా శాంతంగాఉంది. నిన్న ఇద్దరిని పొడిచివేయడం జరిగింది. 15 రైళ్ళు లాహోరు డివిజన్లో జరగకుండా అధికారులు ఆపుచేశారు.

నిన్నటిదయం షరీఫ్‌పురాజీ గ్రామంలో కొట్లాటలుజరుగుచుండగా మిలిటరీ కాల్పులు సాగించింది. నలుగురు చనిపోయారు. చాల మందిని అరెస్టుచేశారు.

మంత్రివర్గ సంక్షోభం

మంగళవారం రాత్రి అసెంబ్లీపార్టీ సమావేశం

మద్రాను, మార్చి 11

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీయుత కృపలానీ నేటి సాయంకాలం 7 గంటలకు కాంగ్రెసు అసెంబ్లీపార్టీ సమావేశంలో పాల్గొంటారు.

నిన్న పగలంతా వేరువేరు ముఠాల నాయకులతో సంప్రతింపులు జరిపారు. శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు అధ్యక్షునితో మాట్లాడారు.

మద్రాను మంత్రివర్గంలో వచ్చిన విభేదాలను పరిష్కరించడానికై కృపలానీ వేరు వేరు నాయకులను కలుసుకున్నారు. టి. ప్రకాశం, కామరాజనాడార్, దాబన్, కళా వెంకట్రావు గార్లను సమావేశపరచి మాట్లాడారు. కాని, పరిష్కారం కుదరలేదు.

నిన్న సాయంకాలం సిటీ కాంగ్రెసు సేవకుల సమావేశంలో కృపలానీ గారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రాలలో వున్న ప్రభుత్వాలు ప్రజా ప్రభుత్వాలు కావనీ, ప్రజల వోట్లతో ఎన్నుకోబడిన కాంగ్రెసు ప్రభుత్వాలు మాత్రమేననీ నొక్కిచెప్పారు. ఒకరోజున కాంగ్రెసు నాయకత్వాన్ని ధిక్కరించిన వారినాడు ఆ నాయకత్వానికే కట్టుబడుతున్నామని అన్నారనీ, గతంలో ఏమిజరిగినా నిర్ణయాధికారం శాసనసభ్యులు చేతులలోనే వుందనీచెప్పారు.

బెజవాడ కృష్ణలంకలో పెద్దఎత్తున సోదాలు

అర్ధరాత్రి ఇండ్లలో ప్రవేశించారు

(మా విలేఖరి)

బెజవాడ, మార్చి 11

బెజవాడను ఆనుకొని కృష్ణాతీరానవున్న హరిహరపురంమీద (కృష్ణలంక)నూరుమందిరిజర్వుతో 10 మంది పోలీసుఆఫీసరులతో బెజవాడ డిప్యూటీసూపరెండెంటు నిన్నరాత్రి దాడిచేశారు. 200 ఇళ్ళకుపైగా సోదాచేశారు. గృహస్థులమీద, స్త్రీలయెడల వారు చాల అసభ్యంగానూ, అనాగరికంగానూ ప్రవర్తించారు.

దాడి రాత్రి గం 3—30 కు ప్రారంభమై ఉదయం గం 8. 30 ల వరకు సాగింది. హిందూ—ముస్లిముల యిళ్ళల్లో మగవాళ్లున్నా లేకపోయినా బలవంతంగా జొరబడ్డారు. ఒక మహమ్మదీయుల ఇంటివద్ద స్వగ్గవాడ్సు లేరనగా మావద్దఘోషాఏమిటని త్రోసుకొని ప్రవేశించారు. "ఎందుకిసోదా?" అని ఒకయింటివద్ద ఒకస్త్రీ అడగ్గా, సోదాయేకాదు ఏమన్నా చేస్తామని పోలీసు అఫీసరు చాలా అసభ్యంగా అన్నాడు.

ఇళ్ళు, గదులు, మరుగుదొడ్లు కూడా సోదాలు చేశారు. కారణాలడిగితే కొన్నిచోట్ల చెప్పడానికి నిరాకరించారు. కొన్నిచోట్ల నుంచి పారిపోయివచ్చిన దొంగలకోసం వెతుకుతున్నామన్నారు. మరికొందరికి పంజాబీకోసం వెతుకుతున్నామన్నారు. మరికొందరితో కమ్యూనిస్టులున్నారని తెలిసి అనిచెప్పారు.

సోదాలలో వారికేమీ దొరకలేదు. అరెస్టులు జరుగలేదు.

సంస్థాన ప్రజా మహాసభకు షేక్ అబ్దుల్లా అధ్యక్షత

ఏకగ్రీవంగా ఎన్నిక - నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10

గ్వాలియరులో ఏప్రియలు 15 న జరగబోయే అఖిలభారత సంస్థాన ప్రజామండలి మహాసభకు అధ్యక్షులుగా సూచించబడిన వారిలో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, ఆచార్యనరేంద్రదేవ్, జయప్రకాష్ నారాయణ్ గార్లు తమపేర్లనుఉపసంహరించుకొన్నారు. (డాక్టరు పట్టాభి తమపేరును ఉపసంహరించుకొన్న వార్తను నిన్నటి పత్రికలో ఇచ్చాము.) మిగిలినపేరు షేక్ అబ్దుల్లా. (కాశ్మీర్ ప్రజానాయకులు ప్రస్తుతం 3 ఏళ్ల కఠినశిక్ష ననుభవిస్తూ జైలులో వున్నారు.) కావున ఆయనయే మహాసభకుఅధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

షేక్ అబ్దుల్లాయే తగినవాడు

అధ్యక్షపదవికి సూచింపబడినపేర్లమంది తమ పేరును ఉపసంహరించుకొంటూ పండిట్ నెహ్రూ ఈవిధంగా ప్రకటనచేశారు:

"నామీదనున్న కార్యభారాలకు తోడు ఈ భారాన్నికూడా మోయలేను. అధ్యక్ష పదవికి షేక్ మహమ్మద్ అబ్దుల్లాయే అన్ని విధాలా తగినవాడు. ఆయననే అధ్యక్షుడుగా ఎన్నుకోండి. అబ్దుల్లా కాశ్మీర్ జైలులో వున్నారు. సమావేశానికి ఆయన రాలేకపోవచ్చు. ఆయన వచ్చేవరకూ ఆస్థానంలో డాక్టరు పట్టాభిగారిని (వర్కింగ్) అధ్యక్షుడుగా ఎన్నుకోవాలని నా సూచన. పట్టాభిగారు ఈ భారం వహించగలరని నా విశ్వాసం."

అస్సాం లీగు అధ్యక్షుని అరెస్టు

తేజోపూర్, మార్చి 10

అస్సాం రాష్ట్ర ముస్లింలీగు అధ్యక్షుడు మౌలానా అబుల్ హమీద్‌ఖాన్ దారాంగు జిల్లాలోనికి ప్రవేశించకూడదని ప్రభుత్వం నిషేధించింది. ఆ ఉత్తర్వును ఉల్లంఘించి అబుల్‌హమీద్‌ఖాన్ హాట్‌మైదాన్‌లో బహిరంగసభలో ఉపన్యసించాడు. అందుపై అస్సాం ప్రభుత్వం ఆయనను అరెస్టుచేసింది. అరెస్టయిన వెంటనే ఇలా ప్రకటించాడు:

"హిందువులు ముస్లిములు ఒకరినొకరు కొట్టుకోరాదు. మతకలహాలతో స్వతంత్రం రాదు. ముస్లింలీగు ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమం ఏమతానికీ వ్యతిరేకంకాదు.

ఈరోజు ముస్లింలీగు అస్సాంప్రభుత్వం భూములనుండి ముస్లిం కాందిశీకులను తొలగిస్తున్నందుకు అసమ్మతి తెలుపుతూ 'అస్సాం దినోత్సవం' జరిపారు. ముస్లింలు హర్తాళ్ చేశారు. 144 సెక్షన్ అమలుపరచారు.

ముస్లిం బాధితులకు గాంధీజీ సహాయనిధి

పాట్నా మార్చి 10

బీహారు ముస్లిం బాధితుల సహాయార్థం గాంధీజీ, స్వయంగా విరాళాలను వసూలు చేయదలచుకున్నట్లు, ఈరోజు ప్రార్థన సభలో ప్రకటించారు. చాలామంది విరాళాలు ఇచ్చారు. దమ్మిడీ మొదలు రూ 500 వరకు కూడ విరాళాలు వచ్చాయి.

కా॥ ప్రేడ్ లాహిరీ విడుదలకు అవమానకరమైన షరతులు

లాహిరీ తిరస్కారం

కలకత్తా, మార్చి 10

రాజ్యాంగసభాసభ్యులు, కలకత్తా ట్రాంవే పనివారియూనియన్ ఉపాధ్యక్షులైన సుప్రసిద్ధ కమ్యూనిస్టునాయకులు కామ్రేడ్ సోమనాథలాహిరీని పోలీసులు చీఫ్‌ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటుముందు పెట్టారు. 6 వేల రూపాయలకు ఆయన జామీను ఇవ్వాలనీ, అదే పరిమితిగల మరిరెండు సెక్యూరిటీలను ఇవ్వాలనీ, అదిగాక సమ్మెను ప్రోత్సహించేటందుకుగాని, నడిపించేందుకుగాని పనిచేయనంటూ వ్రాతమూలకంగాఇవ్వాలనీ అనుమతి అడిగారు.

లాహిరీ ఈ అవమానకరమైన షరతులను నిరాకరించారు.

ఇదేవిధంగా ఈ నేరాలకే అరెస్టు చేయబడిన అబ్దుల్ మోమిన్ (రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి), గోపాల ఆచార్య (ట్రాంవే పనివారి యూనియన్ ఉపాధ్యక్షులు) గారలు అవమానకరమైన షరతులను నిరాకరించి జామీనును త్రుణీకరించారు.

మలబారులో రైతుసేవకుల అరెస్టు

ఆస్తులు జప్తుచేయబడినాయి

కాలికట్, మార్చి 6

చిరక్కల్ తాలూకా కిసాన్ కార్యకర్తయైన ఎస్. మనియాండీని వరియారం గ్రామంలో మార్చి 1 న అరెస్టుచేశారు.

అదే తాలూకాలో కందరేయి గ్రామంలో ఫిబ్రవరి 28 న కె అప్పు అనే రైతు సేవకుని అరెస్టుచేశారు. అప్పు ఇంటిలోని సామానులన్నీ జప్తుచేసి పోలీసులు తీసుకుపోయారు.

జె. సి. కుమారప్ప వర్కింగుకమిటీ సభ్యులయ్యారు

మదరాసు, మార్చి 10

జయప్రకాశ్ నారాయణ్ కాంగ్రెసు వర్కింగ్‌కమిటీకి ఇచ్చిన రాజీనామాను అంగీకరించారు. ఆయనస్థానంలో జె. సి. కుమారప్పగారిని నియమించారు.

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 12—3—47 బుధవారం [సంచిక 57

మదరాసు మంత్రివర్గ సమస్య

మార్చి 21 కి గాని తేలదట

మదరాసు, మార్చి 11

కాంగ్రెస్ అధ్యక్షుడు, మదరాసు మంత్రివర్గ నిర్మాణ సమస్యను సామరస్యంతో పరిష్కరించాలని ఈరోజు కూడ ప్రయత్నించారు. అన్నిగ్రూపులతోను సంప్రతించారు. రాత్రి జరిగేపార్టీసభలోను ఇదేప్రయత్నం చేస్తారు.

అంత్యనిర్ణయం మటుకు, కృపలానీ తిరువాంకూరునుంచి తిరిగివచ్చినప్పుడు మార్చి 21 న గాని తేలదనితెలుస్తున్నది.

తమిళనాడ్ నాయకుల విడుదల : అరెస్టు

మదరాసు, మార్చి 10

తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ [illegible] ఎం. ఆర్. వెంకట్రామన్, మద్రాసురావు, [illegible] కాంగ్రెస్ కార్యదర్శి వి. బాలచంద్ర మీనన్, [illegible] నాయకుడున్ను అద్వొకేటులయిన కె ఎస్. [illegible] గార్లను మధుర కుట్రకేసులో ఇదివరకు [illegible] అరెస్టుచేశారు. వారిపై ఛార్జిషీటు పెట్టడానికి అవకాశంలేక వారిని నేడు విడుదల చేశారు.

కాని, ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద వెనువెంటనే అరెస్టు చేసి వారిని వెల్లూరు తీసుకుపోయారు.

పంజాబు విభజన

సిక్కుల సమ్మతి, లీగు వైముఖ్యం

కాంగ్రెస్ లీగు నాయకుల ప్రకటనలు

లాహోరు, మార్చి 10

ముస్లింలీగునాయకుడు ఫిరోజ్‌ఖాన్‌నూన్ పంజాబు విభజనగూర్చి కాంగ్రెస్ చేసిన తీర్మానంపై ఇలా అన్నారు:

"సిక్కులు, ముస్లిములు కలిసి సమావేశమై తమ రాజకీయ సమస్య కొరకు పరిష్కార మార్గం చూచుకోవలసిన సమయం వచ్చింది. వీరిద్దరూ ఒక సమాధానానికివస్తే, తప్పకుండా ఈ మార్గాన్ని పంజాబు హిందువులు అంగీకరిస్తారు. హిందువులకు, సిక్కులకు, ముస్లింలకు మాతృభూమి అయిన పంజాబు సౌభాగ్యమే మనందరికీ వాంఛనీయం. ఎన్నో శతాబ్దులుగా ఇక్కడ మనం కలిసేఉన్నాము. ఇకమీదకూడా కలిసే ఉండాలి.

సిక్కులు కోరితే విభజనకు అంగీకారం

"సిక్కులలోని అధికసంఖ్యాకులు స్వతంత్రంగా పంజాబు విభజన కావాలని కోరితే, వారి న్యాయమైన కోర్కెలను సంతృప్తిపరచేందుకు ముస్లిములుకూడ సుముఖంగా ఉంటారు.

"పంజాబు ముస్లిములఇష్టపడరని, అందుకోసం కేంద్రంలో అఖండ హిందూస్థాన్‌కు ఒప్పుకుంటారని ఊహించి కాంగ్రెసు వర్కింగుకమిటీ పంజాబును విభజించాలని తీర్మానించింది. ఇది సిక్కుల సౌకర్యాలను పాటించి చేసినదికాదు.

తూర్పు పంజాబులో కూడ సిక్కులు నూటికి 18 గ్గురకంటె ఎక్కువలేరు. ముస్లిములు, హిందువులు కూడ అదే దామాషాలో ఉన్నారు. ఇలా విభజనే జరిగితే తూర్పు పంజాబులోని సిక్కులు కూడ కాంగ్రెసుపార్టీలోనికే క్రమంగా కలిసిపోతారు. పంజాబులోగల 33 సిక్కుస్థానాల్లో ఇప్పటికే 9 స్థానాలను కాంగ్రెసు గెలుచుకున్నది. అందుకనే తూర్పు పంజాబును విభజిస్తే అది అఖండ హిందూస్థానంలో భాగంగా ఉంటుందని కాంగ్రెస్ ఆశపడుతున్నది.

"ఏమైనా సిక్కులు ముస్లిములుకలిస్తే తూర్పు పంజాబులో కూడ మెజారిటీఉంటుంది కాబట్టి, ఆ రాష్ట్రం 'బి' గ్రూపులో చేరే అవకాశం లేకపోలేదు."

కాంగ్రెసు తీర్మానానికి లీగు ఒప్పుకోవాలి

కర్నల్ నిరంజన్‌సింగ్ ప్రకటన

అమృతసర్, మార్చి 10

కర్నల్ నిరంజనసింగు (సిక్కునాయకుడు) ఇలా అన్నారు:

"పంజాబుపై కాంగ్రెస్ చేసిన తీర్మానం ఒక పరిష్కార మార్గం సూచించింది. ఇది ప్రయోగించి చూడాలి. వెంటనే దీనిని లీగు అంగీకరిస్తే రాష్ట్రంలో శాంతి ఏర్పడుతుంది."

సిక్కులను హిందువులను కలిపి విభజించాలి

మాస్టర్ తారాసింగు ఇలా అన్నాడు: "విభజన ఎలా జరగాలో కాంగ్రెస్ నిర్వచించలేదు. ఈ సూత్రాన్ని ముస్లింలీగు అంగీకరించి, హిందూ సిక్కుల జిల్లాలను వేరుపరచాలనే సిక్కు వాంఛను అంగీకరిస్తే మేము సంతోషిస్తాము.

ఆ వేరుపరచిన జిల్లాలలో సిక్కులకు, హిందువులకు ఇప్పుడున్న భూమిని-దా ఇవ్వాలి. కేవలం సిక్కులు అధికసంఖ్యతో ఉన్న జిల్లాలను మాత్రమే విభజిస్తే మేము అంగీకరించము."

నిన్నటి చుంద్రిగర్ ప్రకటన సరిగా లేదట

న్యూఢిల్లీ, మార్చి 10

లీగు సభ్యులను సంప్రతింపులకు కాంగ్రెస్ ఆహ్వానించిన విషయంపై తాత్కాలికప్రభుత్వసభ్యుడు చుంద్రిగర్ నిన్న అ. ప్రె. విలేఖరితో కొన్నిమాటలు చెప్పాడు. అందులో కాంగ్రెస్ ఆహ్వానాన్ని లీగు అంగీకరించదన్నట్లు చెప్పాడు. అలా తాను చెప్పలేదని, కేవలం ఇష్టాగోష్ఠిలో ఏవో మాట్లాడుకున్నామని చుంద్రిగర్ ఒక ప్రకటన చేశారు.

పంజాబు శాంతి ప్రయత్నాలు

లాహోరు, మార్చి 10

ఇక్కడ 'పట్టణ శాంతిసంఘమొకటి' ఏర్పడింది. ప్రతి పేటలోను దీని శాఖలు ఏర్పడి పనిచేస్తాయి.

పాకిస్తాన్ వ్యతిరేక కార్యాచరణ సంఘం సహాయనిధిని ఏర్పరిచింది. మతకలహాల్లో దెబ్బతిన్నవారి కుటుంబాలకు సాయం చేయడానికి విరాళాలకై వీరు విజ్ఞప్తిచేశారు.

లీగు నాయకులు మమ్‌దాట్, ఫిరోజ్‌ఖాన్ నూన్ మొదలైనవారు గవర్నరుతో ఈరోజు సంప్రతించారు. శాంతి స్థాపనకు హిందూ సిక్కు నాయకులతో కలిసి తీవ్రంగా పని చేస్తామని చెప్పారు.

రావల్పిండిలో కొట్లాటల ఉధృతం

200 చావులు, 400మందికిగాయాలు

లాహోరు, మార్చి 11

రావల్పిండి కంటోన్మెంటులోని సద్దార్ బజారులో కొట్లాటలు బయలుదేరాయి. కర్ఫ్యూ ఉత్తర్వు అమలుపరచారు. రావల్పిండి జిల్లాలో ఇప్పటికి 200 మంది చనిపోయారని, 400 మందికి దెబ్బలు తగిలాయని అనధికార వర్గాల అంచనా. 37 శవాలను మునిసిపాలిటీయే తీసింది. రావల్పిండి పట్టణాన్ని మిలిటరీ పూర్తిగా చుట్టూ కాపలా కాస్తున్నది.

మిలిటరీ గస్తీతిరుగుతున్నది. రావల్పిండి దాపుననున్న ఆరుగ్రామాలు కాలిపోయాయని తెలుస్తున్నది. మతకలహాలు చాల దూరంపడు వ్యాపించాయి. పోలీసులు కొట్లాటలు జరుగుతున్న గ్రామాలపై దాడిచేశారు.

ముల్తాన్‌లో చాలమందిని అరెస్టు చేశారు. షాజాదాదు, మెల్సి, ఖానేవాల్ ప్రాంతాలకు విమానాలపై మిలిటరీ పంపబడింది

అమృతసర్ ప్రాంతంలో నిన్నటివరకు కొట్లాటల్లో 140 మంది చనిపోయారు. 275 మంది ఆసుపత్రులలో చేరారు.

లాహోరులో నిన్నంతా శాంతంగాఉంది. నిన్న ఇద్దరిని పొడిచివేయడం జరిగింది. 15 రైళ్ళు లాహోరు డివిజన్లో తిరగకుండా అధికారులు ఆపుచేశారు.

నిన్న ఉదయం షరీఫ్‌పురా జట్ గ్రామంలో కొట్లాటలు జరుగుచుండగా మిలిటరీ కాల్పులు సాగించింది. నలుగురు చనిపోయారు. చాల మందిని అరెస్టుచేశారు.

మంత్రివర్గ సంక్షోభం

మంగళవారం రాత్రి అసెంబ్లీపార్టీ సమావేశం

మద్రాసు, మార్చి 11

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీయుత కృపలానీ నేటి సాయంకాలం 7 గంటలకు కాంగ్రెసు అసెంబ్లీపార్టీ సమావేశంలో పాల్గొంటారు.

నిన్న పగలంతా వేరువేరు ముఠాల నాయకులతో సంప్రతింపులు జరిపారు. శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు అధ్యక్షునితో మాట్లాడారు.

మద్రాసు మంత్రివర్గంలో వచ్చిన విభేదాలను పరిష్కరించడానికై కృపలానీ వేరు వేరు నాయకులను కలుసుకున్నారు. టి. ప్రకాశం, కామరాజనాడార్, రాజన్, కళా వెంకటరావు గార్లను సమావేశపరచి మాట్లాడారు. కాని, పరిష్కారం కుదరలేదు.

నిన్న సాయంకాలం సిటీ కాంగ్రెసు సేవకుల సమావేశంలో కృపలానీగారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రాలలో వున్న ప్రభుత్వాలు ప్రజా ప్రభుత్వాలు కావనీ, ప్రజల వోట్లతో ఎన్నుకోబడిన కాంగ్రెసు ప్రభుత్వాలు మాత్రమేననీ నొక్కిచెప్పారు. ఒకరోజున కాంగ్రెసు నాయకత్వాన్ని ధిక్కరించిన వారినాడు ఆ నాయకత్వానికే కట్టుబడుతున్నామని అన్నారనీ, గతంలో ఏమిజరిగినా నిర్ణయాధికారం శాసనసభ్యుల చేతులలోనే వుందనీ చెప్పారు.

బెజవాడ కృష్ణలంకలో పెద్దఎత్తున సోదాలు

అర్ధరాత్రి ఇండ్లలో ప్రవేశించారు

(మా విలేఖరి)

బెజవాడ, మార్చి 11

బెజవాడను ఆనుకొని కృష్ణాతీరానవున్న హరిహరపురంమీద (కృష్ణలంక) మూరుమండి రిజర్వుతో 10 మంది పోలీసు ఆఫీసరులతో బెజవాడ డిప్యూటీసూపరెండెంటు ఆర్ధరాత్రి దాడిచేశారు. 200 ఇళ్ళకుపైగా సోదాచేశారు. గృహస్థులమీద, స్త్రీలయెడల వారు చాల అసభ్యంగానూ, అనాగరికంగానూ ప్రవర్తించారు.

దాడి రాత్రి గం 3-30 కు ప్రారంభమై ఉదయం గం 8-30 ల వరకు సాగింది. హిందూ ముస్లిముల యిళ్ళల్లో మగవాళ్లున్నా లేకపోయినా బలవంతంగా దూరబడ్డారు. ఒక మహమ్మదీయుల ఇంటివద్ద మగవాళ్ళు లేరనగా మావద్ద పోషాఏమిటన్ని త్రోసుకొని ప్రవేశించారు. "ఎందుకీసోదా?" అని ఒకయింటి వద్ద ఒకస్త్రీ అడగ్గా సోదాయేకాదు ఏమన్నా చేస్తామని పోలీసు ఆఫీసరు దౌర్జన్యంగా అన్నాడు.

ఇళ్ళు, గదులు, మరుగుదొడ్లు సోదాలుచేశారు. కారణాలడిగితే కొందరు చెప్పడానికి నిరాకరించారు. కొన్నిచోట్ల నుంచి పారిపోయివచ్చిన దొంగలను వెతుకుతున్నామన్నారు. మరికొందరికి పంజాబీకోసం వెతుకుతున్నామన్నారు. కొందరితో కమ్యూనిస్టులున్నారని తెలిసింది అనిచెప్పారు.

సోదాలలో వారికేమీ దొరకలేదు. అరెస్టులు జరుగలేదు.

కా॥ ఫ్రేడ్ లాహిరీ విడుదలకు అవమానకరమైన షరతులు

లాహిరి తిరస్కారం

కలకత్తా, మార్చి 10

రాజ్యాంగసభాసభ్యులు, కలకత్తా ట్రాం వేవర్కర్సుయూనియన్ ఉపాధ్యక్షులైన సుప్రసిద్ధ కమ్యూనిస్టునాయకులు కామ్రేడ్ సోమనాథలాహిరీని పోలీసులు లీవ్‌ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటుముందు పెట్టారు. 5 వేల రూపాయలకు ఆయన జామీను ఇవ్వాలనీ, అదే పరిమితిగల మరిరెండు సెక్యూరిటీలు ఇవ్వాలనీ, అదిగాక సమ్మెను ప్రోత్సహించేటందుకుగాని, నడిపించేందుకుగాని పనిచేయనంటూ వ్రాతమూలకంగాఇవ్వాలనీ అనుమతి అడిగారు.

లాహిరీ ఈ అవమానకరమైన షరతులను నిరాకరించారు.

ఇదేవిధంగా ఈ నేరాలకే అరెస్టు చేయబడిన అబ్దుల్ మోమిన్ (రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి), గోపాల్ ఆచార్య (ట్రాంవే పనివారి యూనియన్ ఉపాధ్యక్షులు) గారలు అవమానకరమైన షరతులను నిరాకరించి జామీనును తృణీకరించారు.

సంస్థాన ప్రజా మహాసభకు షేక్ అబ్దుల్లా అధ్యక్షత

ఏకగ్రీవంగా ఎన్నిక - నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10

గ్వాలియరులో ఏప్రియలు 15 న జరగబోయే అఖిలభారత సంస్థాన ప్రజామండలి మహాసభకు అధ్యక్షులుగా సూచించబడిన వారిలో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, ఆచార్యనరేంద్రదేవ్, జయప్రకాష్ నారాయణ్ గార్లు తమపేర్లనుఉపసంహరించుకొన్నారు. (డాక్టరు పట్టాభి తమపేరును ఉపసంహరించుకొన్న వార్తను నిన్నటి పత్రికలో ఇచ్చాము.) మిగిలినపేరు షేక్ అబ్దుల్లా. (కాశ్మీర్ ప్రజానాయకులు ప్రస్తుతం 3 ఏళ్లు కఠినశిక్ష ననుభవిస్తూ జైలులో వున్నారు.) కావున ఆయనయే మహాసభకుఅధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

షేక్ అబ్దుల్లాయే తగినవాడు

అధ్యక్షపదవికి సూచించబడినపేర్లమంది తమ పేరును ఉపసంహరించుకొంటూ పండిట్ నెహ్రూ ఈవిధంగా ప్రకటనచేశారు:

"నామీదనున్న కార్యభారాలకు తోడు ఈ భారాన్నికూడా మోయలేను. అధ్యక్షపదవికి షేక్ మహమ్మద్ అబ్దుల్లాయే అన్నివిధాలా తగినవాడు. ఆయననే అధ్యక్షుడుగా ఎన్నుకోండి. అబ్దుల్లా కాశ్మీర్ జైలులో వున్నారు. సమావేశానికి ఆయన రాలేకపోవచ్చు. ఆయన వచ్చేవరకూ ఆస్థానంలో డాక్టరు పట్టాభిగారిని (వర్కింగ్) అధ్యక్షుడుగా ఎన్నుకోవాలని నా సూచన. పట్టాభిగారు ఈ భారం వహించగలరని నా విశ్వాసం."

అస్సాం లీగు అధ్యక్షుని అరెస్టు

తేజ్‌పూర్, మార్చి 10

అస్సాం రాష్ట్ర ముస్లింలీగు అధ్యక్షుడు మౌలానా అబుల్ హమీద్‌ఖాన్ దారాంగు జిల్లాలోనికి ప్రవేశించకూడదని ప్రభుత్వం నిషేధించింది. ఆ ఉత్తర్వును ఉల్లంఘించి అబుల్‌హమీద్‌ఖాన్ హాల్‌మైదాన్‌లో బహిరంగసభలో ఉపన్యసించాడు. అందుపై అస్సాం ప్రభుత్వం ఆయనను అరెస్టుచేసింది. అరెస్టయిన వెంటనే ఇలా ప్రకటించాడు:

"హిందువులు ముస్లిములు ఒకరినొకరు కొట్టుకోరాదు. మతకలహాలతో స్వతంత్రం రాదు. ముస్లింలీగు ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమం ఏమతానికీ వ్యతిరేకంకాదు.

ఈరోజు ముస్లింలీగు అస్సాంప్రభుత్వం భూములనుండి ముస్లిం కాందిశీకులను తోలగొడుతున్నందుకు నిరసనగా 'అస్సాం దినోత్సవం' జరిపారు. ముస్లింలు హర్తాళ్ చేశారు. 144 సెక్షన్ అమలుపరచారు

ముస్లిం బాధితులకు గాంధీజీ సహాయనిధి

పాట్నా మార్చి 10

బీహారు ముస్లిం బాధితుల సహాయార్థం గాంధీజీ, స్వయంగా విరాళాలను వసూలు చేయదలచుకున్నట్లు, ఈరోజు ప్రార్థన సభలో ప్రకటించారు. చాలామంది విరాళాలిచ్చారు. దమ్మిడీ మొదలు రూ 500 వరకు కూడ విరాళాలు వచ్చాయి.

మలబారులో రైతు సేవకుల అరెస్టు

ఆస్తులు జప్తుచేయబడినాయి

కాలికట్, మార్చి 6

చిరక్కల్ తాలూకా కిసాన్ కార్యకర్తయైన ఎస్. మనియాండీని వరియారం గ్రామంలో మార్చి 1 న అరెస్టుచేశారు.

అదే తాలూకాలో కందరేయి గ్రామంలో ఫిబ్రవరి 28 న కె అప్పు అనే రైతు సేవకుని అరెస్టుచేశారు. అప్పు ఇంటిలోని సామానులన్నీ జప్తుచేసి పోలీసులు తీసుకుపోయారు.

జె. సి. కుమారప్ప వర్కింగుకమిటీ సభ్యులయ్యారు

మదరాసు, మార్చి 10

జయప్రకాశ్ నారాయణ్ కాంగ్రెసు వర్కింగ్‌కమిటీకి ఇచ్చిన రాజీనామాను అంగీకరించారు. ఆయనస్థానంలో జె. సి. కుమారప్పగారిని నియమించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యాన ఆర్డినెన్సురాజ్యమైతే ఇక స్వరాజ్యం ఎలావస్తుంది?

బొంబాయి 'ప్రజారక్షణ' బిల్లుపై కామ్రేడ్ జోషీ ఖండన

బొంబాయి మార్చి 1

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ పి. సి. జోషీ, బొంబాయి ప్రజారక్షణ బిల్లుపై క్రింది ప్రకటన గావించుతున్నారు.

"యుద్ధకాలంలోను, అంతకుపూర్వమూ, బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఉపయోగించిన దంతకాపవ ఇమ్మ, భారత స్వాతంత్ర్య ఉద్యమం ఎప్పుడూ వ్యతిరేకించుతూ వచ్చింది. అయినా ఇప్పుడు బొంబాయిప్రభుత్వంకూడా, ఆ ఛండశాసనాలలాంటిదాన్నే ఒక దానిని గ్రహించింది.

"ఈబిల్లు ప్రకటించడానికి కారణం 'మత కలహాం' అని బొంబాయి మంత్రివర్గంపాకు చెప్పింది. కాని ఇది ప్రజా ఉద్యమ పు గొంతుమ పిసికివేయ ఉత్తరించడానికి ఉద్దేశింపబడిన కత్తి.

"బొంబాయిలో మతకలహం వావడానికి ప్రభుత్వం ఏమాత్రం ప్రయత్నంచేయలేదని; పైగా సమ్మెకు దిగవలసి వచ్చిన కార్మికులపైన, కూలి తగ్గించపలసిందిగా కోరిన రైతులపైన లాఠీచార్జీలు తుపాకుకాల్పులు సాగిందారని; గూండాయాక్టు క్రింద కూలీ రైతునాయకులను ఇతర ప్రదేశాలకు వెళ్ళగొట్టడం మరికొందరిపైన దొమ్మీ లూటీ నేరారోపణ దొంగకేసులు పెట్టడం జరిగిందనీ; బొంబాయి ప్రజలకు తెలిసిన విషయమే.

కాంగ్రెసుకు ఇది తగదు

"పత్రికలలో దౌర్జన్యకృత్యాలంటూ కొన్ని కల్పితకథలను ప్రకటించారు. కాని ప్రజలకు చెప్పే నిజమైన విషయాలను ప్రచురించవద్దని జాబీసులుకూడా పత్రికలకు అందాయట.

"దౌర్జన్యకృత్యాలు చేశారంటూ పెద్ద గందరగోళం చేయడం ప్రభుత్వంమానలేదు. ప్రభుత్వ ప్రకటనలో అమల్నేర్ సంఘటనను పేర్కొంటుంది. కాని అక్కడ జరిగిన దేమిటి? 8గురు కార్మికులు తుపాకిగుండ్లకు బలిఅయ్యారు. 69 మంది గాయపడ్డారు. ఒక్క పోలీసుకుకూడా దెబ్బలు తగలలేదు.

"అలాగే వార్లీ ఆదివాసులదౌర్జన్యాలంటూ కట్టుకథలల్లారు. అక్కడకూడా అయిదుగురు వార్లీలు చనిపోయారు. పదముగ్గురు గాయపడ్డారు. పోలీసువాళ్ళు గాయపడనూ లేదు, చావనూలేదు.

"ప్రజలను పంపదలచినవారే ప్రజానాయకులు కారు. ఈ హింసాకాండ సాగించు తోంది. ప్రజలను పీడించేవారూ ప్రజాద్వేషించే పోలీసులు వైపునుంచే ఈ హింసాకాండకు పూనుకొంటున్నారు.

"కాంగ్రెసు మంత్రివర్గాలను తమ ఎన్నికల ప్రణాళికను అమలుపరచవలసిందని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికలసమయంలో వారికి ఒక నూతన జీవనాన్ని ప్రసాదించుతామని వాగ్దానం చేశారు. కాని పూర్వం కంటె మంచి జీవనం రాలేదుగదా మరింత అధ్వాన్న జీవితం సాగించవలసి వస్తోంది ప్రజలకు.

"ప్రజల అవసరాలను తీర్చడానికి బదులు దొంగవ్యాపారులకు లాభాలుగుంజే పెట్టుబడిదారులకు వరాన్నదుష్టులైన భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలను ఉత్తేజపరచి పంపుటికి పరధ్యానానికి బదులుగా, మంత్రివర్గం తమకు ఓట్లిచ్చిన ప్రజాసమూహాలను పెడదెవులను పెడుతోంది. ప్రజాపీడకుల వలహాంసే [illegible] వింటూరు.

"విరంకుశోద్యోగులు ఈ అవకాశాన్ని బాగా ఉపయోగించు కొంటున్నారు. తప్పుడు రిపోర్టులు కేసులు తయారు చేస్తున్నారు. గ్రామీణజనులలో సమ్మెలు మొదలైన రూపాలలో వ్యాపించిన సహజమైన న్యాయమైన [illegible] అణచుటానికి మంత్రివర్గానికి ఈ [illegible] కోద్యోగులు పాలాలు చెబుతున్నారు.

కాంగ్రెసునే ఇది బలహీన పరచుతుంది

"ఈ [illegible] నిరంకుశోద్యోగుల రాతిన కుట్రవెనుక చాలా తతంగం వుంది. పూర్వం లిబరల్సును సాకినట్లుగానే ప్రజా మంత్రివర్గాలనుకూడా బుట్టలో వేసుకొవాలని వారి ప్రయత్నం. తమ పాతస్నేహితులైన జమీందార్లు, పెట్టుబడిదారులతో మంత్రులను ఐక్యపరచి ప్రజలను ఎదుర్కొనేటట్లు చేయాలని వారి ప్రయత్నం. ఆ విధంగా ఒక్కొక్క దాగాన్నే ప్రజలను అణచివేసిన తర్వాత కాంగ్రెసు బలహీనపడితే, తమ ఒత్తిడికి లొంగి తాము చెప్పినట్లు కాంగ్రెసు వింటుందని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్ర.

"బొంబాయి ప్రజలకు, శాసనసభ్యులకు కమ్యూనిస్టులమైన మా విజ్ఞప్తి ఏమంటే —

● ఇలాంటి ఆర్డినెన్సులద్వారా పరిపాలించడం కాంగ్రెసువారి పద్ధతికాదు. బ్రిటిష్ వాళ్ళ పద్ధతి. ఈ పంథా ననుసరించితే బ్రిటిషువాళ్ళకు లాభం కల్గుతుంది. మన దేశానికి నష్టం సంభవించుతుంది.

● కాంగ్రెస్ మంత్రివర్గాలద్వారా కూలీ, రైతు ఉద్యమాలను అణచివేయాలని బ్రిటిష్ వారి కుట్ర. ఆ విధంగా తమ పాతస్నేహితులైన జమీందార్లు, సాహుకార్లకు కొత్త స్నేహితులైన టాటా బిర్లాలకు మన జాతీయ జీవనంలోను రాజకీయాలలోను ఎక్కువ పెత్తనం ఈయాలని బ్రిటిషువారి పన్నాగం.

రోజురోజుకూ ప్రజాపీడకులు తెగబడుతున్నారు. ఈ పీడకులను శిక్షించి ప్రజల అవసరాలను తీర్చాలని, మంచి సుఖజీవితం కల్పించాలని మంత్రులను ప్రజానీకం కోరుతోంది. ఈనాడు అట్టి ప్రజల నాయకులపై నిర్బంధచర్యలకు పూనుకొని అణచివేయడం అంటే, యావన్మంది ప్రజలకు నష్టమేనని ప్రజానీకం గుర్తించుతోంది.

● "స్వాతంత్ర్య సంస్థలలో అగ్రస్థానం వహించిన కాంగ్రెసు అధ్వర్యాన ఉన్నమంత్రివర్గాలే నేడు ప్రజల అతిసామాన్య పౌరస్వత్వ హక్కులను హరించుతున్నట్లయితే మన స్వాతంత్ర్య ఉద్యమానికి ఎంతో తీరని దెబ్బ.

"ఒక చిన ప్రశ్న. కాంగ్రెసు మంత్రుల క్రిందనే మనం ఆర్డినెన్సుల రాజ్యపరిపాలన చవిచూస్తే, మనకసలు స్వరాజ్యం ఎలా వస్తుంది?

"1947 ఫిబ్రవరి 24 న జరిగిన అసెంబ్లీ పార్టీ (కాంగ్రెసు) మీటింగులో పోలీసుశాఖ మంత్రి మొరార్జీదేశాయి మతకలహాలప్రసక్తి అసలు లేనేలేదని, కమ్యూనిస్టులను అరెస్టు చేయడానికి తీవ్రమైన అధికారాలు కావాలనికోరారని, నాకునమ్మకమైన వార్తలు వచ్చాయి.

"కాంగ్రెసు - కమ్యూనిస్టు [illegible] బ్రిటిష్‌వారికీ, పెట్టుబడిదారులకు [illegible] లకూ ఉపయోగి[illegible].

"కాని, ఈసంద[illegible]కాంగ్రెస్ సాంప్రదాయాలకు విరుద్ధంప్రజల [illegible] అవసరాలకు, భారతదేశ అంతిమస్వాతంత్ర్య పోరాటానికి ఇది యెలా సమన్వయ పడుతుందో నా కర్థం కావడంలేదు.

హింసాభూతం

"కమ్యూనిస్టులమైన మేం కపటం కోరేదేమిటంటే — హింసాయుతంగా ప్రవర్తించాడని మాలో ఎవరిపైనన్నా నేర మాపాదించబడితే అతన్ని పార్టీని కాదని బుజాపు చేసుకోడానికి మాకు అవకాశాలను అతని కీయండి. నిరంకుశ నిషేధాలతోను, డిటెన్షన్లతోను దైనందిన రాజకీయ కార్యకలాపాలు అసాధ్యం అవుతాయి. అలాగాకుండా చూడండి.

"ఇలాంటి దారుణశాసనం బ్రిటిషువారికి తగుతుంది కాని కాంగ్రెసువారికి తగదు. ఒక పార్టీపై మరొకపార్టీని పురిగొలిపే నిరంకుశోద్యోగుల పంథాను అనుసరించక, భారతీయ ఐక్యతను నిర్మించడానికి ప్రజాతంత్ర పద్ధతిని కాంగ్రెసు మంత్రివర్గం అవలంబించాలి. అంతేగాని కాంగ్రెసుమంత్రివర్గం స్టాట్యూట్ బుక్‌లో ఈ చట్టాన్ని ఎక్కించి దానిని మలినపరచరాదు— అని బొంబాయి శాసనసభ్యులు, బొంబాయి దేశభక్తులు గొంతెత్తి చాటుతారని ఆశించుచున్నాను."

బెజవాడలో దారిపోయేవారిపై పోలీసు దుండగాలు

తెనాలి, మార్చి 8

తెనాలి తాలూకా వెల్లటూరు గ్రామస్థులు వుపద్రష్ట వెంకటేశ్వరరావుగారిలా వ్రాస్తున్నారు:

నేను సాయంత్రం 4-30 తెనాలినుండి బండిదిగి ప్రకాశం రోడ్డువెంట బస్‌స్టాండుకు వెళుతున్నాను. సాయంత్రం 5 గంటలకు రిజర్వుపోలీసు దళ్ళు ఒకటి కామ్రేడ్సు హోటలు దగ్గర వున్నది. ఒక రిజర్వుపోలీసు అతనితోపాటు ఇనస్పెక్టరుకూడా వున్నారు. నన్ను కొందరగా వెళ్ళమన్నారు. నేను కాలునొప్పివల్ల కుంటుకుంటూ పక్కనుంచి వెళ్ళిపోతూవుంటే "తొందరగా వెళ్ళవేరా, లంజకొడకా" అని పోలీసు లాఠీతో కొట్టాడు. "నన్ను ఎందుకు అనవసరముగా కొట్టుచున్నావు" అని అడగగా "నిన్నుగాడు కలక్టరు అయినాసరే మాకు లెక్కలేదు" అంటూ మళ్ళీ చేతిమీద, కాళ్ళమీద లాఠీతో కొట్టారు. నేను వెనుకకు తిరిగి నీ నెంబరు ఏమిటి అని అడుగగా నన్ను పట్టుకొని తిట్టారు, లారీ ఎక్కించి అరెస్టు చేసామని చెప్పారు. కొంతసేపటికి పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుఆఫీసు, సెక్రటరీ అప్పలాచార్యులుగారు వచ్చి నేను కాంగ్రెసువాడ్ననీ, ఆగస్టు ఉద్యమంలో రెండుసార్లు రెండు సంవత్సరములు జైలు జీవితం అనుభవించాననీ చెప్పిన తరువాత విడిచి వెళ్ళిపోమని చెప్పినారు. ఇంతకూ నేను చెప్పేదేమంటే విషయమేమీ లేనప్పటికీ ఏదో ఒకసాకు కల్పించుకొని ఆర్డినెన్సు ఉన్నదనే ధీమాతో దారినపోయే అమాయక ప్రజలను విచక్షణ లేకుండా పోలీసులు బాదుతూవుండటమంటే చాల విగ్గుచేటు!

(బెజవాడలో కామ్రేడ్సు హోటల్, నేతాజీ హోటళ్ళకు యజమాని లంక సుబ్బారావు, అతని హోటలు పనివారు అక్కడ పనిచేసే రాపీపనివారితో పుర్రప్రవర్తనడ్డారు. కామ్రేడ్స్ హోటల్ నిజానికి కామ్రేడ్స్‌తో ఎలాంటి సంబంధంలేదు.

యల్లారావు అనే రాపీకార్మికుడు ప్రమాదమైన దెబ్బలు తగిలి హాస్పిటలులో చేర్పబడినాడు. ఈ సందర్భంలో "శాంతి రక్షణ"కై పోలీసులు తీసుకొన్న చర్యలలో పై ఘటన ఒకటి.)

"నవయుగ"

ఆంధ్ర విద్యార్థి, యువజనుల మాసపత్రిక మార్చి 15 వ వెలువడుతుంది

ఆకర్షణీయమైన వ్యాసాలతో, వివిధచిత్రాలతో 'నవయుగ' ప్రథమ సంచిక మార్చి 15 న వెలువడుతుంది. మీ ప్రాంతంలో ఏజన్సీ ఉందా? లేనిచో వెంటనే వివరములకు వ్రాయండి.

యువజన, విద్యార్థులారా!

మీరు మీ 'నవయుగ'కు చందాదారులుగా చేరండి. అలస్యమయిన ప్రథమ సంచిక దొరకదు. త్వరపడండి. చందా వెంటనే ఆఫీసుకు పంపండి.

మేనేజరు: నవయుగ

8 వ లైను - 2 వ అడ్డరోడ్డు, అరండలుపేట, గుంటూరు.

చేనేతకాంగ్రెసుకు నూలుడీలరు సలహా

వీవర్సు కోపరేటివ్‌సొసైటీ వద్దని

కొత్తవల్లి, మార్చి 4

ఈ నెల 1 వ తేదీని వీవర్సు కోపరేటివ్ సొసైటీని స్థాపించుటకు, కోపరేటివ్ ఇన్‌స్పెక్టరు కొత్తవల్లి వచ్చారు.

కాని చేనేత కాంగ్రెసువారు యిందుకు అంగీకరించక, ఇన్‌స్పెక్టరుకు ఒక అర్జీ యిచ్చారు. సొసైటీని చేనేత కాంగ్రెసు ఒక్కదానికే రిజిష్టరు చేయాలనీ, లేని యెడల రెండు సొసైటీలు పెట్టాలనీ, దీనికి వారు యిష్టపడకపోతే అసలే సొసైటివద్దని అర్జీలో వ్రాశారు. రెండు సంఘాలు పెట్టడానికి వీలు లేదంటూ, ఉభయులు రాజీపడి ఒకే సొసైటీ పెట్టుకొమ్మని ఇన్‌స్పెక్టరు సలహాయిచ్చారు. చేనేత పారిశ్రామిక సంఘం దీనికి ఎప్పటికీ సిద్ధమే. కాని చేనేత కాంగ్రెసువారు తమ [illegible] వదలలేదు.

[illegible] సొసైటీ స్థాపితమైతే, నూలు [illegible] తమచేతిమండి పోతుందని భయంవల్ల, [illegible]డీలరు. గ్రామకాంగ్రెసు ప్రముఖుడూ అయిన రావు అచ్చయ్యరావుగారి బోధయే దీనికి ముఖ్యకారకులట.

చేనేత కార్మికులకు కోటాగుడ్డ ఇవ్వరట!

ఎర్రగుంట్ల, మార్చి [illegible]

యర్రగుంట్ల గ్రామంలో చేనేత [illegible] లకు కోటాగుడ్డ యివ్వకూడదని, [illegible] కమిటీ తీర్పుచేసింది. చేనేత కార్మికు[illegible] నూలుకోటా వస్తుందికాబట్టి, వీరికి బట్ట [illegible] నవసరంలేదని వీరివాదం. చేనేతకార్మి[illegible] చాలమంది కమ్యూనిస్టు సానుభూతిప[illegible] ఆహారకమిటీ కాంగ్రెసువారి చేతిలో [illegible] బట్ట యివ్వకూడదన్న నిర్బంధా[illegible] యీ రాజకీయ కక్షే మూలకారణం. [illegible] తనే ప్రభుత్వ ఉత్తరువులోకూడా లేనిదా[illegible] ఆహార కమిటీ సభ్యులు తెచ్చిపెట్టా[illegible] ఎన్నిసార్లు ప్రాధేయపడినా ప్రయోజ[illegible] లేకపోయింది.

ఈ దినం చేనేత కార్మికులు యిరువు[illegible] కలెక్టరుకు, రాసీల్దారుకూ, టి. పి. [illegible] [illegible]పోర్టులు పంపారు.



కొత్త క్రిమినల్‌ట్రైబ్సు ఆక్టు!

ప్రజాభక్షణ చట్టం సి. టి. ఆక్టుకంటె ఘోరం

ప్రకాశం మంత్రివర్గంవారు తయారుచేసిన ప్రజారక్షణ చట్టంలో వింత వింత సెక్షన్లు, ఘోరమైన షరతులు వున్నాయి.

బ్రిటీషు సామ్రాజ్యవాదం ఎరుకలు, ఏనాదులు వగయిరా జాతులపై ఘోరమైన క్రిమినల్ ట్రైబ్సు ఆక్టు పెట్టింది. దానిని ఉపయోగించి పోలీసులు ఆ బీదప్రజలను నానాఅగచాట్లు పెట్టేవారు. కోర్టు, సంధులు వగయిరా లంచాలు కాజేసేవారు. మునసబులు వెట్టిచాకిరీ చేయించుకునేవారు. రాత్రివేళ వాళ్ళువచ్చి మునసబుగారి అరుగుమీదో, పోలీసుస్టేషను పంచనో పండుకోమని ఆజ్ఞాపించేవారు. అనుమతి తీసుకోకుండా యిల్లు కదలినా, ఊరుకదలివెళ్ళినా వాళ్ళమీద కేసు బనాయించేవారు. నేరం చేయకపోయినా, జామీను తెచ్చుకోలేకపోతేవారు జైలుశిక్ష అనుభవించవలసిందే!

ఆ ఘోరశాసనాన్ని ఇంగితజ్ఞానమున్న వాడు ప్రతివాడూ నిరసించేవాడు. ప్రజలంతా రద్దుచేయమని ఆందోళన చేసేవారు. దాని ఫలితంగా కాంగ్రెసుమంత్రివర్గం, సి. టి. ఆక్టును రద్దుచేసింది. ప్రజలు సంతోషించారు.

కాని 'ఇత్తిని వాయనం - పుచ్చుకుంటిని వాయనం' అన్నట్లుగా, ప్రకాశం మంత్రివర్గం ఒకచేత్తో సి. టి. ఆక్టును రద్దుచేసింది. రెండోచేత్తో అంతకంటె ఘోరమైన శాసనం చేసింది. రెంటి క్రిందా పోలీసులు చెలాయించగల అధికారాలను పోల్చిచూస్తే, ఆ విషయం స్పష్టంగా బోధపడుతుంది.

• • •

సి. టి. ఆక్టు క్రింద ఒక మనిషి ఫలానా కులంలో (ఎరుకల లేక ఏనాది వగైరా) పుట్టాడు కాబట్టి, నేరస్తుల తెగకు చెందిన వాడుగా పరిగణించబడేవారు. పోలీసు ఆజ్ఞ ప్రకారం రోజూ అర్ధరాత్రివేళ మునసబుగారికో, పోలీసు స్టేషనులోనో కన్పించాలి. లేకపోతే కేసు బనాయించుతారు. గ్రామం నుంచి మునసబు అనుమతిలేకుండా కదలరాదు. లేకపోతే కేసు! నేరం చేయకపోయినా, జామీను తెచ్చుకోలేకపోతే శిక్ష తప్పదు.

• ఇక యీ కొత్త పి.టి. ఆక్టులో చూడండి:

కమ్యూనిస్టుభావాలు కలిగివుండటం తప్పు. కమ్యూనిస్టుపార్టీలో ముఖ్యులై వుండటం నేరం, కార్మికుల సమ్మెలను, రైతు పోరాటాలను నాయకత్వం వహించి నడపటం ఘోరమైన నేరం. ప్రభుత్వాన్ని విమర్శించడం నేరం.

పైవాటిని నేరాలని రుజువు చేయకుండానే, ఇంకేనేరం చేయకపోయినా పోలీసువారు ఆ మనిషిని డిటెన్షనుకు పంపవచ్చు. దీని సమలో వున్న కామ్రేడ్సుపై దార్జీపిటులన్నీ అలాంటివే:

సి. టి. ఆక్టులో జామీనుకేసు, విచారణ కంటు అయినా వుంది. ప్రజారక్షణ చట్టంలో అదేమీ అవసరంలేదు!

ఈ చట్టం 2 వ క్లాజులో 'బి' సబ్‌క్లాజు ప్రకారం ఒక మనిషిని "ఇన్ని గంటలనుంచి ఇన్ని గంటలవరకు" ఇంట్లోనుంచి కదలరాదని ఆజ్ఞాపించవచ్చు. కదిలితే వ్రాతపూర్వకమైన అనుమతి తీసికొని వెళ్ళాలని పోలీసులు ఆజ్ఞాపించవచ్చు. దీనికి, పి. టి. ఆక్టుక్రింద నిర్బంధాలకు తేడా ఏముంది? దుంగదింపి దూలంఎత్తితే ఎంతో అంతేగా! సి టి. ఆక్టు కొన్నికులాల్లో జన్మించినవాళ్ళపైన వుండేది. అలాగే ఈ కొత్త చట్టాన్ని ఇప్పుడు కమ్యూనిస్టులపైన ప్రయోగించుతున్నారు. పోలీసువారు తప్పుడు రిపోర్టులు తయారు చేస్తే చాలు! కేసులు పెట్టనక్కరలేదు. రుజువు చేయనక్కరలేదు. ప్రజలలో ఎవరిపైనైనా సరే అమలు జరుపవచ్చు. సి టి. ఆక్టుకు దీనికి అదేభేదం. అందుకే దీనికి 'ప్రజాభక్షణ చట్టం' అని పేరువచ్చింది.

• • •

పైక్లాజు చర్చలో 'ఇంట్లోనుంచి బయటికి వెళ్ళడం' అంటే ప్రభుత్వాశయం ఏమిటని, కొందరు ప్రశ్నించారు. లా మంత్రి శాస్త్రిగారు "అనవసర అర్థరహితంగా వీధులవెంట తిరుగరాదు అని తమ భావమని" వాక్రుచ్చి చెప్పారు.

అంటే పోలీసువారికి యిష్టం లేకపోతే వ్యక్తికి వీధుల్లోతిరిగే స్వాతంత్ర్యం కూడా వుండదన్నమాట! ఎంతఘోరమో చూడండి!

• • •

సి. టి. ఆక్టు అమలుతో అదీదప్రజలచేత పుద్యోగులు వెట్టిచాకిరీ చేయించుకునేవారు. కొత్తచట్టంక్రింద ప్రజలలో ఎవరినైనాసరే పోలీసులు తమకు సాయపడమని డిమాండు చేయవచ్చు. అది మర్యాదాస్థులైనా! లేకపోతే దాని చెప్పినట్లు వెళ్ళి పనిచేయాలిసిందే. లేకపోతే నేరం చేసినట్లే. కేసు పెట్టవచ్చు, ఆజ్ఞాపించే అధికారికి, లిఖితపూర్వకంగానైనా ఆర్డర్సు యివ్వాలిసిన బాధ్యతకూడా లేదు.

అంటే ఇది ఒకరకం కంపల్సరీ వెట్టిచాకిరీ అన్నమాట. ఇదంతాచూస్తే ప్రకాశంగారి 'పబ్లిక్ సేఫ్టీ' శాసనం, సి. టి. ఆక్టుకంటే అక్రమమయిందని స్పష్టపడుతుంది.

పౌరహక్కులను పూర్తిగా నాశనంచేసే యీ శాసనాన్ని రద్దుచేయమని ఆందోళన చేయుటం ప్రజలందరి కర్తవ్యం. ఈ ఆర్డినెన్సు క్రింద జైళ్ళలో మ్రగ్గుతున్న ప్రజాసేవకులందరిని వెంటనే విడుదలచేయమని మంత్రివర్గంపై ఒత్తిడి తేవటం దేశభక్తులందరి ధర్మం.

45 రోజులనుండి నూనె పనివారి సమ్మె

ఏలూరు, మార్చి 3

ఏలూరులో కొత్తమాసు సీతారామయ్యగారి ఆయిలు మిల్లులో పనిచేసే సుమారు 70 మంది కార్మికులు జీతాల హెచ్చింపు, కరువు భత్యం, బోనసు వగైరా కోర్కెలకోసం ఇప్పటికి 45 రోజులనుండి సమ్మె చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రారంభింపబడిన రైసు మిల్లు సమ్మె సందర్భంలో యజమానులు 27-1-47 వ తేదీని యూనియన్‌తో రాజీపడి, కొంతవరకు కార్మికుల కోర్కెలంగీకరించారు. ఆ ప్రకారం కార్మికులకు 100 కి 66 వంతులనుండి 66% వరకు జీతాలు పెరిగాయి. 1 నెల బోనసుకూడా పర్కార్లు పొందింరు.

అయితే పై మిల్లు యజమాని మాత్రం ఇంతకుముందు 4, 5 మాసాలనుండి చేస్తూ వచ్చిన వాగ్దానాలనుకూడా లెక్కచేయకుండా, కార్మికులకు జీతాలేమీ హెచ్చించనని భీష్మించినాడు. పైగా లొంగదీయడంకోసం డిప్యూటీ కలెక్టరుగారిద్వారా బెదిరించడం, కొత్త కూలీలను మాయచేసి తీసుకురావాలని, కార్మికులలో చీలిక తేవాలని ప్రయత్నించడం చేస్తున్నాడు. అయినా కార్మికులుమాత్రం 45 రోజులనుండి, పట్టుదలతో యజమాని యెత్తులను భగ్నంచేస్తూ ఐక్యంగా నిలబడ్డారు. ప్రజలకు నూనె అత్యవసరమైన పరిస్థితిలో కంట్రోలు రేటుకు అమ్మితే అధిక లాభాలు రావని, యజమాని ఈ విధంగా కార్మికుల కోర్కెలు కాలదన్ని సమ్మె ఇంకా దీర్ఘమవడానికే కారణ మౌతున్నాడు.

లేబరు కమీషనర్ ఆఫీసరుకూడా సమ్మె పరిష్కరించడానికి ప్రయత్నించడంలేదు.

కలకత్తా పోర్టు సమ్మె

మద్రాసు హార్బరు కార్మికుల సానుభూతి

మద్రాసు, మార్చి 7

ఫిబ్రవరి 6 వ తేదీ నుండి సమ్మెచేస్తున్న కలకత్తా పోర్టు కార్మికుల కోర్కెలను బలపర్చుతూ మద్రాసు హార్బరు కార్మిక సంఘ కార్యదర్శి, పండిత నెహ్రూ, రాజాజీ, జాన్‌మత్తయ్, జగజీవన్‌రామ్, రాజేంద్ర ప్రసాద్, లియాఖత్ అలీఖాన్, ఆజాద్ (తాత్కాలిక ప్రభుత్వసభ్యులు) కేంద్ర ప్రభుత్వ చీఫ్ కమీషనరులకు టెలిగ్రాంలు పంపారు.

అమలాపురం హైస్కూల్లో అధ్వాన్న పరిస్థితులు

విద్యార్థి ఫెడరేషన్ ప్రకటన

అమలాపురం, మార్చి 6

అమలాపురం విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు వక్కలంక శ్రీమేశ్వరశర్మ కె. మంగయ్యశర్మగార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు:

అమలాపురం హైస్కూలు 6 వ ఫారం విద్యార్థుల్లో పరీక్షలు దగ్గరకు వచ్చినప్పటికీ చాలమందికి ఇంగ్లీసు పుస్తకాలు దొరకలేదు. ఈవిషయం హెడ్మాస్టరుగారిని అడిగితే తామేమీ చేయలేమని సమాధానం చెప్తున్నారు. 1914 సం. క్రితానికి చెందిన హిస్టరీ జాగ్రఫీ మాప్పులతో పాఠాలు చెబుతున్నారు. వాటిలో కూడా అవేమీ కనిపించవు. కొన్ని డివిజన్ల బాలురు కూర్చొనుటకు బల్లలు లేవు బ్లాక్‌బోర్డులు లేవు.

హైస్కూల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 1800 మందివుంటే, మంచినీళ్ళ పెద్దులో ఒకటిరెండె, రెండుగ్లాసులుమాత్రం వున్నాయి. ఈ పద్ధతివల్ల విద్యార్థులు జబ్బులకు గురి అవుతున్నారు.

లైబ్రరీకూడా అసేది పేరేలేదు. పుస్తకాలు విద్యార్థులకివ్వరు. అవి మాస్టర్ల కోసమే.

హాస్టలుభోజనం బాగుండక పోవడంవల్ల దానికేమన మార్చాలని విద్యార్థులు ఒక వినతి యిచ్చారు. కాని, ప్రయోజనం జరగలేదు. చాలమంది హాస్టలునుండి వెళ్ళిపోయారు. వెళ్ళిపోయినవారికి రెండేసి రూపాయలు జరిమానా వేశారు. అదిచెల్లించనివారి స్కాలరుషిప్పు వుచ్చుకొనమని హెడ్మాస్టరు నోటీసుపంపారు. ఈ జరిమానాను కట్టుటకు విద్యార్థులు నిరాకరిస్తున్నారు. ఈ విషయమై సమ్మె పరిస్థితులు ఏర్పడుతున్నవి.

పరీక్ష రుసుము హెచ్చింపు

సెనెట్ సభ్యుని హెచ్చరిక

గుంటూరు, మార్చి 9

ఆంధ్ర విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక వర్గంవారు విద్యార్థుల పరీక్ష రుసుములను పెంపుచేయ నిశ్చయించినారు. మార్చి 14 వ తేదీన జరుగబోవు సెనేటు సమావేశములో యీ విషయం చర్చకు రానున్నది.

విశ్వవిద్యాలయ విద్య ప్రజా సామాన్యానికి అందుబాటులో లేదన్న విషయం సర్వవిదితము. ఇప్పటివరకు ధనవంతులబిడ్డలు, మధ్యతరగతులలోని పై వర్గానికిచెందిన బాలబాలికలు మాత్రమే విశ్వవిద్యాలయంలో చదువగలుగుచున్నారు. ఏకొద్దిమందో బాలబాలికలు కొన్ని పరోపకారసంస్థల సహాయముతో విద్య నభ్యసించగలుగుతున్నారు.

ఇపుడు విశ్వవిద్యాలయాధికారులు పూనుకొనిన ఈ రుసుముల పెంపుదల [illegible]మంది బీద విద్యార్థులకు కష్టము కలిగిస్తుంది. [illegible] మంది విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని మానవలసి వస్తుంది. విద్యావ్యాపకానికి ఇది అవరోధాన్ని కల్పిస్తుంది.

అందుచేత తలిదండ్రుల, సంఘాలు, విద్యార్థులు, విద్యాసంస్థల శ్రేయోభిలాషులు విశ్వవిద్యాలయాధికారుల యీ చర్యలపట్ల అసమ్మతి తెలుపవలెనని ఆంధ్ర విశ్వ విద్యాలయ సెనెట్ సభ్యులు మల్లాది రామమూర్తిగారు వ్రాస్తున్నారు.

పట్టణంలో పొగాకు విల్వ

అనారోగ్యానికి ఇళ్ళకరువుకుకారణం

గుంటూరు, మార్చి 6

గుంటూరు సిటీ స్టూడెంట్సు యూనియన్ కార్యదర్శి ఎ. వెంకట్రామయ్యగారిలా ప్రకటిస్తున్నారు:

పుగాకుకంపెనీ యజమానులు గుంటూరు పట్టణంలో గల నివాసయోగ్యమయిన భవనాలను, 8, లేక 4 రెట్లు అదనంగా అద్దెనిచ్చి ఆక్రమించుకుని, పట్టణాన్ని పుగాకు విల్వాలమయంగా చేసారు. తత్ఫలితంగా పట్టణ ఆరోగ్యానికి భంగము కలుగుటే గాక ప్రజలు యిండ్ల సమస్యతో తీవ్రంగా బాధలు పొందుచున్నారు.

ఈ సమస్య ముఖ్యంగా విద్యార్థులు ఎదుర్కొన్నందున, దూరప్రాంతాలనుండి వచ్చిన వారెన్నో కష్టాలనుభవిస్తున్నారు. సంవత్సర ప్రారంభంలో తలదాచుకునేందుకు చోటులేక, రైల్వే వైటింగు రూములోనే విద్యార్థులు కాలం గడపాల్సిన అవసరం వచ్చిందంటే, ఈసమస్య తీవ్రతను గుర్తించవచ్చును. నేటికిని అనేకమంది విద్యార్థులు యిండ్లు దొరకనందున తెనాలి, బెజవాడ మొదలైన పటణాలనుండి గుంటూరు వచ్చి చదువుకొని వెళ్ళవలసి వచ్చింది. ఇద్దరుండ వలసిన గదులలో 4 గురు 8 గురు వరకు క్రిక్కిరిసి వుంటున్నారు.

ఈ సమస్యపై జరిగిన ఆందోళన ఫలితంగా, రాష్ట్రప్రభుత్వం యిటీవల మునిసిపాలిటీలకు పుగాకు విల్వాలను ఈ సంవత్సరము మే నెలలోగా, పట్టణం వెలుపలి ప్రదేశాలకు చేర్చవలసిందిగా, అర్డరును పంపింది. ఈవిషయం తెలియజేస్తూ మునిసిపాలిటీ పుగాకు కంపెనీయజమానులకు నోటీసును పంపింది. దీనిమీదట 'ఇండియన్ టుబాకో అసోసియేషన్'వారు సమావేశమై, మునిసిపాలిటీ నోటీసును పుపసంహరించుకోవలసిందిగా కోరుతూ తీర్మానించారు. ఎంతో కాలం జరిగిన ప్రజాందోళనను పెడచెవిని బెట్టిన మునిసిపాలిటీ, పరిస్థితులను ఆలోచించుటకంటూ వెంటనే ఒక సబ్‌కమిటీని నియమించింది. ప్రభుత్వాదేశాను సారం పుగాకు విల్వాలను బయటకు చేర్చవలసిన గడువు రెండు నెలలుమాత్రమే వుంది. (మేలోగా) కాని నేటివరకు మునిసిపాలిటీ ఈ సమస్యపై కదిలి పనిచేయక మిన్నకుండుట గర్హనీయం.

ఈ పరిస్థితులలో పట్టణ విద్యార్థుల తోటి ప్రజానీకంతో కలసి ఈ సమస్యను పరిష్కరించుటకు తీవ్రంగాను కృషి చేయాలి. మునిసిపాలిటీ వాయిదా వేయకుండునట్లు ఒత్తిడి తేవాలి. జిల్లాకలెక్టరును కూడా ఈ విషయంపై కదిలించి, కార్యాచరణకు దిగేలా ఆందోళన సాగించాలి.

ధాన్యసేకరణలో కొత్తసంఘాల అసమర్థత

బెద్దఉందనేసాకుతో ధరతెగ్గోస్తున్నారు

షేర్లుకడితేకాని సొమ్మివ్వమని నిర్బంధం

రాజమండ్రి, మార్చి 6

తూర్పు గోదావరి జిల్లా రైతుసంఘ కార్యదర్శి కె.బి. కృష్ణారావుగారిలా వ్రాస్తున్నారు:

ఈ జిల్లాలో కొన్ని ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలు ధాన్యసేకరణ ప్రారంభించాయి. కాని, ధాన్యం తగినంత దొరకటంలేదు. ప్రభుత్వం నిర్ణయించిన బస్తా 1కి రు 10 లు ధర రైతుకు చాల అసంతృప్తి కలిగించింది.

ఇంతేకాకుండా, రామచంద్రపురం తాలూకాలోని గ్రామాలలో సన్నకారు రైతులు బస్తా 1కి రు 13 లు చొప్పున దొంగమార్కెటు కొరకు కొంటున్నారు. అందుచే చాలమంది రైతులు సహకార సంఘాలకు అమ్మడానికి నిరుత్సాహపడుతున్నారు.

సంఘాలకు అమ్ముతుంటే కొన్నిప్రాంతాలలో రైతుకు రు. 10-0-0 లు ధరకూడా ముట్టడంలేదు. ఇందుకు కారణం సహకార సంఘాలలోని లోట్లు ఉదాహరణకు అమలాపురం తాలూకా ముమ్మిడివరం సొసైటీవారు ధాన్యం తమ ఆఫీసుకు చేరుస్తే బస్తా 1కి రు 10-6-0 యిస్తామంటున్నారు. దీనివలన దూరగ్రామాల రైతులకు చాలయిబ్బంది కలుగుతోంది. ముమ్మిడివరానికి కందికుప్ప అనే గ్రామం 16 మైళ్ళదూరంలో ఉంది. అందుచే కందికుప్పనుంచి ధాన్యం తోలుకెళ్ళి ముమ్మిడివరంలో అప్పగిస్తే కాటా, కుట్టు, బండిఅద్దె వగైరా ఖర్చులుపోను రైతుకు బస్తా 1కి రు 9-8-0 మించి మిగలడంలేదు.

ధాన్యం సొసైటీకి చేర్చిన వెంటనే రైతులకు డబ్బు యివ్వడంలేదు. సెక్రటరీగారు లేరనీ, డబ్బు హాజరులో లేదనీ త్రిప్పడం జరుగుతోంది.

పర్చేజింగు ఆఫీసర్ల సహాయంతో ధాన్య సేకరణకు పూనుకున్న ప్రాంతాలలో వందల బస్తాలు విల్వఉన్న పెద్దభూస్వాములు చాలా కొద్ది ధాన్యంయిచ్చి తప్పుకుంటున్నారు. చిన్న రైతులవద్దమాత్రం బెదిరించి కుటుంబ ఖర్చులకైనా మిగల్చకుండా నిర్బంధంగా ధాన్యం సేకరిస్తున్నారు.

ధాన్యసేకరణ నిర్బంధవిధానం ద్వారా జయప్రదంకాదు. దొంగమార్కెట్ అభివృద్ధిచెందుతుంది. అందుచే బియ్యంధర పెంచకుండా ధాన్యానికి పురివద్ద బస్తా 1కి రు 11 లు ధర నిర్ణయించి రైతుల సహకారంతో ధాన్యసేకరణ జయప్రదం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కొత్త సంఘాలలో అధికార దౌష్ట్యం

పిప్పర కార్యదర్శి నోటి దురుసు

తాడేపల్లిగూడెం, మార్చి 8

తాడేపల్లిగూడెం తాలూకా కాకినాడ గ్రామ కాపరస్తులు వేగేశిన సూరపరాజుగారు పిప్పర సహకారసంఘానికి 21-2-47న 18 బస్తాలు, 22-2-47 న 39 బస్తాల ధాన్యం అమ్మారు. ఈ అమ్మిన ధాన్యానికి బి ఫారం, యస్ ఫారం రశీదులు ఇచ్చారు. కాని ధాన్యం తాలూకు డబ్బుమాత్రం ఇవ్వలేదు. మరునాడు ఇస్తాను రమ్మన్నాడు. మర్నాడు, మర్నాడు అంటూనే ఏడు పర్యాయములు త్రిప్పారు. సూరపరాజుగారు డబ్బునిమిత్తం ఈ 7 పర్యాయములు 42 మైళ్ళు నడిచారు. 1-8-47 వ డబ్బు ఇస్తానని చెప్పి వుదయం నుండి సాయంత్రం వరకు కూర్చోబెట్టాడు. చివరకు పిప్పర సొసయిటీ కొట్లనుండి తాడేపల్లిగూడెం మార్కెట్టుకు ధాన్యం రవాణా నిమిత్తం బస్తా 1 కి 0-5-0 చొప్పున దరలో మినహాయించుకోవాలని చెప్పారు.

ఇందుకు సూరపరాజుగారు అంగీకరించలేదు. దానిపై సొసైటీకి షేర్లుకట్టనిదే డబ్బు యివ్వనని మొండిపెట్టాడు. సూరపరాజుగారు షేర్లు యీవరలో కట్టినట్లు రశీదులు చూపించారు. ఇక షేర్లు కట్టలేనని చెప్పుకొన్నారు. కార్యదర్శిగారుచిర్రుబుర్రులాడుతూ సూరపరాజుగారిని మెడమీద చెయ్యివేసి గెంటి స్తానని తూలనాడాడు. షేర్లు కట్టనిదే డబ్బు ఇవ్వనని ఖచ్చితముగా చెప్పాడు.

ఈకార్యదర్శి ఇతరులవద్దకూడ ధాన్యంలో బెద్దవుందనీ, పొల్లు వుందనీ, అక్రమంగా 4 మంచి 6 సౌనులవరకు తరుగు కోస్తున్నాడు. సూరపరాజుగారికి యిచ్చిన రశీదులపై తారీఖులు వేసిలేవు. వారిని బస్తా 1కి 0-5-0 యివ్వమనడం ఎంతవరకు సక్రమమో చాలమందికి అనుమానంగావున్నది. ఈ విషయాలపై ప్రభుత్వం వెంటనే కలుగచేసుకొని కార్యదర్శిగారిపై తగు చర్యతీసుకోవాలని తాలూకా రైతుసంఘం ఆఫీసునుండి వంకినేని వెంకటరత్నంగారు వ్రాస్తున్నారు.

షేర్లు కడితేనే డబ్బిస్తారట

కోనలపల్లి సెక్రటరీ వింత ప్రవర్తన

కోనలపల్లి, మార్చి 1

36-2-47 న కొణకంచి సుబ్బారావుగారు కోపల్లె (భీమవరం తాలూకా) కో-ఆపరేటివ్ సొసైటీకి 100 బస్తాల ధాన్యం అమ్మకానికి తీసుకొని వెళ్లారు. ధాన్యమును భీమవరం మిల్లులోపోసి సెక్రటరీ మారెళ్ళ సుబ్బారావు గారి దగ్గరకు డబ్బుకు వచ్చారు. వది బస్తాలకు ఒకషేరు చొప్పున సంఘంలో డబ్బు కట్టాలని షేర్లు కట్టకపోతే డబ్బు యివ్వననీ సెక్రటరీ అన్నాడు.

నాలుగు షేర్లు కట్టుకోమన్నా సెక్రటరీ అంగీకరించలేదు. సాయంత్రందాకా ఘర్షణపడి డబ్బులేకుండానే సుబ్బారావుగారు ఇంటికి కోనలపల్లిగ్రామం వెళ్ళిపోయారు. ఈనిర్బంధంవల్ల బీదరైతులు ధాన్యం సంఘానికి అమ్మడానికి భయపడుతున్నారు. ఇలా అక్రమాలు సాగిస్తున్న సెక్రటరీని తొలగించి రైతుకు డబ్బు వెంటనే యిప్పించే ఏర్పాట్లు ప్రభుత్వం చేయించాలని కొణకంచి శ్రీరామమూర్తిగారు వ్రాస్తున్నారు.

ధాన్యంసొమ్ముచ్చే దాకా శిస్తులగడువు పెంచాలి

పాలకొల్లు, మార్చి 8

కొత్త సొసైటీలు రైతులవద్ద తీసుకొన్న ధాన్యానికి సకాలంలో డబ్బుయివ్వడంలేదు. పాలకొల్లు జిన్నూరులలోవున్న డబ్బు అయిపోయింది. బ్యాంకులో అప్పులు యివ్వడం లేదు. ఈ స్థితిలో రైతాంగం చాలా యిబ్బందులకు లోను అవుతున్నది. అధికారులు శిస్తులు కట్టమని ఒత్తిడిచేస్తున్నారు. గత్యంతరంలేక అమ్మినప్పటికీ డబ్బు సొసైటీలు యివ్వలేక వాయిదా వేస్తున్నాయి. కొన్ని సొసైటీలు డైరెక్టర్లు ధరలు పెంచితేగాని ధాన్యం కొనడం సాధ్యంకాదని తీర్మానాలు చేసిపంపినట్లు తెలుస్తున్నది. కొన్ని సొసైటీలు యింకా ధాన్యం కొనకపోవడంచేతను, కొన్ని కొన్నను డబ్బుకు త్రిప్పడంచేతను అత్యవసర పనులకు డబ్బు లేక రైతాంగం చాలా బాధపడుచున్నది. శిస్తు వసూలుకు గడువు పెంచాలని రైతులు అంటున్నారు.

ధాన్యసేకరణకు రైతుల విముఖత

గుంటూరు, మార్చి 8

మార్చి 3 తేదీనుండి రైతులవద్ద వున్న ధాన్యాన్ని ప్రభుత్వం రిక్విజిషన్ ప్రారంభించారు. రైతులు చాల ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ ధాన్యాన్ని 10-8-0 ల ధరకు ఇచ్చుటకు ఇష్టపడుట లేదు. మాకురావలసిన వస్తువులు కంట్రోలు ధరలకుయిచ్చి మాధాన్యాన్ని తీసుకొమ్మని చెప్పుచున్నారు.

శిస్తు వసూళ్ళకు గడువు పెంచాలి

[illegible]

దివితాలూకా రైతు[illegible] దర్శి కొల్లి సీతారామ[illegible] డిప్యూటీ కలెక్టరుగారి[illegible] కొంతగడువుపెంచి, దా[illegible] దానికి ప్రభుత్వం చర్య[illegible] ఒక మెమోరండం సమర్పి[illegible]

ఆ మెమోరండంలో ప్ర[illegible] వస్తువులుకూడ కంట్రోలు [illegible] రైతు పేలాబాధపడుతున్నది[illegible] ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయ[illegible] ధరలు రైతులకు గిట్టు[illegible] షవరించాలని కోరారు. [illegible] సక్రమమైనధరకు అమ్మ[illegible] తాలూకాలో శిస్తువసూళ్ళకు [illegible] కోరారు. రైతుకు కావలసిన వస్తువులన్నిటినీ కంట్రోలు [illegible] జేసే బాధ్యత ప్రభుత్వమే వ[illegible] విజ్ఞప్తిచేశారు.

గత సాలు బోనసు యింకా యివ్వ[illegible]

పామర్రు, [illegible]

రామచంద్రపురం తా[illegible] సంవత్సరం బోనసు యివ్వవలసిన [illegible] అధికారులు ఆఫీసుల చుట్టూ తిప్పు[illegible] ఫిబ్రవరి 28 వ తేదీన బోనసు[illegible] మని రైతులనందరిని పిల్చి [illegible] సర్లు పిలిపించారు. కొత్త సంఘా[illegible] కట్టమని నిర్బంధించారు. కొందరు [illegible] సొమ్ము తీసు కెళ్ళారు. మరి కొందరి[illegible] సారాలు సర్దిపై కాలేదనీ యిప్పుడు [illegible] రాలేదనీ తిప్పి పంపారు. ఒక్క [illegible] పురం తాలూకాలోనే యింకా 50 [illegible] యల వరకు రైతులకు బోనసు [illegible] ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం [illegible] కలుగచేసికొని రైతులకు సొమ్ము [illegible] లని తాలూకా రైతుసంఘాధ్యక్షు[illegible] పీర వెంకట్రావుగారు వ్రాస్తున్నారు.

ఆంధ్రపోస్టల్, టెలిగ్రాఫ్ పనివారి సమావేశం

బెజవాడలో మార్చి. 16 న

బెజవాడ, మార్చి 1[illegible]

ఆంధ్రదేశంలోని పోస్టు, టెలిగ్రాఫ్ పని వారి సమావేశం యీ నెల 16 వ తేదీన బెజవాడ హిందూ హైస్కూలులో జరుగుతుంది. బెజవాడ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు పి. శ్రీనివాసాచారిగారు యం. ఏ., పి. హెచ్. డి., అధ్యక్షత వహిస్తారు. యస్. మహదేవయ్యగారు (విశాఖపట్నం) ప్రారంభిస్తారు. బెజవాడ, గుంటూరు, బందరు కాలాల సమావేశకర్తలు.

తేదీ మార్పు

రొంపేరు రైతుమహాసభ

మార్చి 26 బాపట్ల (దగ్గుమాలపల్లిలో)

అధ్యక్షులు: కొల్లా వెంకయ్యగారు

ప్రారంభకులు: కాటోతు రామస్వామిగారు

ఉపన్యాసకులు: మాతలపాటి జోసఫ్‌గారు, దోనె మోషేగారు

ఆబోతు తప్పిపోయింది

విలువకొమ్ములుగల బిట్ట [illegible] సుమారు 5 సంవత్సరముల వయస్సు. తప్పిపోయి 2 మాసాలైనది. గ్రామానికి [illegible] వచ్చుముగాయున్నది. ఏ ప్రాంతములోవున్నా దయచేసి వాకుతెలుప ప్రార్థన.

కంఠంనేని వెంకట సుబ్బయ్య

[illegible]

(వయా) పామర్రు, కృష్ణా

దోపిడిగాండ్రకు ప్రాయశ్చిత్తం

ధర్మాపురం ప్రజల ధీరకృత్యం

జనగాం, మార్చి 1

జనగాం తాలూకా ధర్మాపురం మక్తా గ్రామం. మక్తేదార్ హనుమంత రాఘవరావు. ఇతడు ప్రజలను పీడించడంలో మొదటి చెయ్యి. రైతుల పొలాలు బలవంతంగా ఆక్రమించి సేద్యం చేసుకొనేవాడు. ఇండ్లు కూడ తీయించివేసేవాడు. ప్రజలతని దుశ్చర్యలను అరికట్టడానికి సంఘంలో చేరారు. ఐక్యంగా ఎదిరించారు. ప్రజాబలం చూచి ఈ దొరగారు 'స్టేటు' మార్చారు. కాంగ్రెస్ భక్తుని వేషం వేశారు. భూమి రైతులకే ఇస్తానని బూటకపు వాగ్దానాలు గావించాడు. కాని ప్రజలెవ్వరూ ఇతనిని నమ్మలేదు. ఇక లాభంలేదని ప్రభుత్వాంశరణుజొచ్చాడు. వేల కొలది పంచులను గుమ్మరించి ప్రజలపై మిలిటరీ, పోలీసు దాడులు సలిపించాడు. స్వయంగా పోలీసుల వెంటవుండి ప్రజలను హింసించాడు.

మిలిటరీ దాడుల అనంతరం రాఘవరావు కొడుకు అమృతరావు ప్రజలను హింసించడానికి పూనుకొన్నాడు. ఒక రౌడీ ముఠాను చేరదీసి వెంటబెట్టుకొని దాడి సాగించాడు. మిలిటరీ దాడుల ఫలితంగా ఖాళీ అయిన ప్రజల ఇండ్లలో దూరి, అక్కడి వస్తువులను బందెందొడ్డిలో పెట్టించాడు. తర్వాత పశువులను వేలం వేయించాడు.

పాకాల రామలింగయ్యగారు గ్రామకమిటీ అధ్యక్షులు. మక్తేదారు ఇతనిపై ఎన్నో దురంతాలు గావించినా లొంగలేదు. అతని ఇల్లు కూల్చివేయించి ఇక్కను మక్తేదారు దోచుకొన్నాడు. గ్రామ నాయకులలో ఒకరైన పూసల వెంకటయ్యను కాల్చి తగులబెట్టించాడు. ఇంతటితో ఆగక, పోకల రామలింగయ్యగారి తమ్మునికొడుకు నారాయణ (నారాయణగారి తండ్రి చనిపోయేటప్పుడు రామలింగయ్యగారికి కొమారునిఅప్పగించివెళ్ళారు) ఆస్తిని కూడా లూటీ చేయాలని మక్తేదారు ప్లాను వేశాడు. తనకు నారాయణగారు బాకీవున్నారని 8 వేల్ల తవసకాయి తప్పు పట్టిన కాగితం వేశాడు. ఫిబ్రవరి 13 వ తేదీన రాత్రి 12 గంటలకు తుపాకులతో 30 మంది రౌడీలు ఇంట్లో దొరబడి లూటీకి పూనుకున్నారు.

ప్రజలకిది తెలియగానే రౌడీలను చుట్టుముట్టారు. రౌడీలు గ్రామసమీపంలోని మొక్కజొన్న చేలో దాగారు. ప్రజలు చుట్టుముట్టి, దొరికిన రౌడీలను చితకగొట్టారు. దొంగిలించిన సామగ్రిని తీసుకొని ఇంటికి తిరిగి చేర్చారు. వేడుకసగ చైరును దోపిడీ చేసి బండిలో వేయించుకుపోతున్నాడు మక్తేదారు. ఒక మైలుదూరం వెళ్ళి బండిని వెనక్కు మళ్ళించాడు. గ్రామములో మళ్ళా రౌడీలు కలిసిమొత్తకుంతా చేశారు.

కాని ఈ దోపిడీగాండ్రకు ప్రభుత్వపు అండ యెక్కడకుపోతుంది? 25 గురు రిజర్వు పోలీసులను పంపింది. వారు నాయకులను అరెస్టుచేసేందుకు తీరంగా గాలించ ప్రారంభించారు. పోలీసులవెంట మక్తేదారు వుండి స్త్రీలను దెబ్బలు కొట్టించాడు. మొక్కజొన్నపంట లూటీచేశాడు. గొర్లను గొర్లమందలను తోలుకువెళ్ళారు. బండారం మొక్కజొన్నను నాశనంచేశారు. పురుషులు ఎక్కడ ఉన్నారని కాళ్ళలను గ్రుదపడేటట్లు కొట్టారు.

కటిపెండ్ల గ్రామస్థుడైన మందడి వెంకయ్య 60 సంవత్సరాల వృద్ధు. దేవరుప్పుల పోరాటంలో కూడున కొడుకు పోచిరెడ్డి వీరమరణము చెందాడు. కొడుకును బలవంతంగా చేలోకి నెట్టారు. ఇదిదేమని అన్యాయం అని అడిగినందుకు అతనిని దెబ్బలు కొట్టారు.

ఒకతావివద్ద రైతులున్నారని తెలుసుకొని పోలీసులు వెంటబడ్డారు. రైతుల సహాయానికి కూడా ఒకపొద్దున్నది. "మేం కొండలను దర్శించేవాళ్ళలను ప్రాణాలకోసం" అని ఎదుర్కొన్నారు. పోలీసులు మారు మాటాడలేదు. రైతులు వెళ్ళిపోయారు. మరి అదనంగా భాగురు లాగలతో రిజర్వు వచ్చి పడింది. కాని ప్రజల ధైర్యం సడలలేదు.

'స్వాధీనత' పై నోటీసు

ప్రభుత్వ దమననీతిని బయటపెట్టినందుకు

కలకత్తా, మార్చి 8

బెంగాల్ పోలీసుశాఖ (సురావర్ది అధీనంలోనిది) బెంగాల్ ప్రత్యేకాధికారాల ఆర్డినెన్సు క్రింద బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక స్వాధీనతపై ఒకనోటీసు జారీ చేసింది. 'తేభాగా' ఉద్యమాన్ని అణచివేసేందుకై జిల్లాల అధికారులకు రహస్యంగా పంపిన సర్క్యులరు ఫిబ్రవరి 26 వ తేదీ పత్రికలో ప్రకటించినందుకు ఈ నోటీసు ఇచ్చారు.

ఆ రహస్య సర్క్యులరు ఎలావొచ్చిందో చెప్పి, ఇచ్చిన మనిషిని పట్టి ఇవ్వాలనీ, లేకుంటే ప్రాసిక్యూట్ చేస్తామనీ, 3 ఏళ్ళ వరకూ శిక్షించే అధికారం తమకుందనీ ఈ నోటీసు తెలుపుతూంది.

పేకమిషన్ తీర్పు వెంటనే ప్రకటించాలి

కేంద్రశాసనసభలో గురుస్వామి నిరసన తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 10

కేంద్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కార్మిక సభ్యుడు ఎస్. గురుస్వామి కేంద్ర జీతాలకమిషన్ రిపోర్టు ప్రకటనను మే 15 ప్రాంతాలకు వాయిదా వేయడాన్ని చర్చించాలంటూ ఒక నిరసన తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

రిపోర్టుదిత్తు ప్రతిమాత్రమే ప్రభుత్వానికి అందిందనీ, పూర్తిప్రతి మే మొదటివారంలో గాని అందదనీ, అందుచేత అంతకుముందు ప్రచురించడము అసాధ్యమనీ అర్థిక శాఖ సభ్యుడు లియాఖతాలీఖాన్ సమాధానంఇస్తూ, రిపోర్టు ప్రచురణ ఎప్పుడు జరిగినా దానిని 1947 జనవరి ఒకటినుండీ అమలు జరుపుతామని చెప్పారు.

నిరసన తీర్మానం త్రోసివేయబడింది.

కార్మిక విధానంపై కొత్త తీర్మానం

నేడు కేంద్ర అసెంబ్లీలో బడ్జెటుపై చర్చలో కార్మిక సభ్యులు శ్రీ ఎన్. యం. జోషీ ప్రభుత్వంయొక్క కార్మిక విధానాన్ని చర్చించడానికై కొత్త తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఇలా చెప్పారు:

"కార్మికుల పరిస్థితులు మనదేశంలో చాలా అధ్వాన్నంగా వున్నాయి. జీతాల విషయం చూస్తే అమెరికా కార్మికుడికి మన దేశంలో కంటె పదిరెట్లు ఇస్తున్నారు. ఇళ్ళ విషయమూ అంతే మనదేశంలో గదికి రెండు కుటుంబాలు కాపురం చేస్తున్నాయి. ఇగ్లండులో 4, 5 గదులకు తక్కువ ప్రదేశం గల కార్మిక కుటుంబంలేదు. అభివృద్ధి పొందిన దేశాల కార్మికులతో సమానస్థితికి మనకార్మికులను తెచ్చేటందుకు త్వరలో ఒక పద్ధతిప్రకారం పనిచెయ్యాలి."

పరిశ్రమలో ఒక భాగస్వామిగా కార్మికులను పరిగణించాలనీ, కార్మిక ప్రతినిధికి డైరెక్టర్లబోర్డులో స్థానం ఉండాలనీ జియాయుద్దీన్ అహమ్మద్ చెప్పారు.

నిరుద్యోగ సమస్య చాల భయంకరంగా వృద్ధిపొందుతోందనీ, వెంటనే తగుచర్యలు తీసుకోవాలనీ శ్రీ గురుస్వామి చెప్పారు.

చర్చ ముగియలేదు. సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

గ్రీసులో జోక్యానికి అమెరికా సన్నాహాలు

వాషింగ్టన్, మార్చి 11

గ్రీకు ప్రభుత్వానికి ధనసహాయం చేయడం గురించి చర్చించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ శాసనసభ రహస్య సమావేశం జరిపాడు. టర్కీ ప్రభుత్వానికి కూడా మిలిటరీ, ధన సహాయం చేయడం గురించికూడా చర్చ జరిగిందని తెలుస్తూంది.

"అమెరికాఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో గ్రీసు సమస్య ఒకటి" అని ఒక శాసన సభ్యుడు విలేఖరులతో అన్నాడు.

జార్జిరాజు గ్రీసు సింహాసనంమీదఉన్నంత కాలం గ్రీకు ప్రభుత్వానికి యెంత సహాయం ఇచ్చినా ప్రయోజనం ఉండదు. కాబట్టి అమెరికా సహాయం కావాలంటే జార్జిరాజును తొలగించవలసిందని షరతు పెట్టాలి" అని గ్రీసులోని ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి పాల్ పోర్టర్ రాశాడట. ఈ విషయాన్ని ఒక శాసనసభ్యుడు బయటపెట్టాడు. ట్రూమన్ ప్రకటన వెలువడకముందే పోర్టర్ జాబును ప్రకటించవలసిందని సవాల్ చేస్తూ ఇతను అమెరికా విదేశాంగ శాఖకు జాబురాశాడు.

గ్రీకు గెరిల్లా ప్రదేశాలపై సైనిక, నౌకా, విమానబలాలతో పెద్దఎత్తున దాడిచేయడానికి ఫాసిస్టు ప్రభుత్వం సర్వసన్నాహాలు సాగిస్తున్నదని యుగోస్లావియా అధికార వార్తా సంస్థ ప్రకటించింది. ఈ మధ్యనే బ్రిటన్ కొన్ని విమానాలను సప్లయిచేసిందట.

ఏథెన్సులోను, చుట్టు ప్రక్కల ప్రదేశాల్లోనూ కమ్యూనిస్టులపైనా గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వం దాడిచేసి మొత్తం 580 మందిని అరెస్టుచేసింది.

జక్కు-పోలెండు సహకార ఒడంబడిక

ప్రేగ్, మార్చి 10

జకోస్లోవేకియా, పోలెండు ప్రజారాజ్యాలకు పరస్పర సహకారఒడంబడిక కుదిరింది. దీనిగడువు 20 సంవత్సరాలు. భవిష్యత్తులో జర్మనీ వల్లగాని, దానితో చేతులు కలిపిన మరొక దేశంవల్లగాని తమకు ప్రమాదం కలుగకుండా చూచుకోవడం దీనిఉద్దేశం.

స్వాతంత్ర్య సాధనకు ఇండొనీషియా ప్రజల దృఢవిశ్వాసం

డచ్చి విలేఖరుల ప్రకటన

బటేవియా, మార్చి 8

ఇండొనీషియా రిపబ్లిక్కు పార్లమెంటు సమావేశం మొన్న మలాంగ్‌లో జరిగింది. దానికి వెళ్ళిన ఏడుగురు డచ్చి పత్రికా విలేఖరులు ఈ వేళ ఒక సంయుక్త ప్రకటన చేశారు. అందులో ఇలా ఉంది.

"సంపూర్ణ స్వాతంత్ర్యవాంఛ ఇండొనేషియా ప్రజల్లో అత్యధిక వర్గాల్లో ఉంది. కొద్దిమంది నాయకుల ఆందోళన మాత్రమే అని అనుకోవడం పొరపాటు. స్వతంత్ర ప్రజాతంత్ర రాజ్యాన్ని నిర్మించుకోవడానికి ప్రజానీకం దృఢనిశ్చయం చేసుకొంది. డచ్చి ప్రజలపట్ల వారికి ద్వేషభావం యెక్కువలేదు. ఇండొనీషియా ప్రజల్లో ఆత్మగౌరవం చాల యెక్కువ. అంతమాత్రంచేత వారు తమ లోపాలనుకూడా గుర్తించకపోలేదు.

"తమ సంపూర్ణ స్వాతంత్ర్యానికి హాలెండు అడ్డుతగలదు అనే విశ్వాసం వారికి కలిగిననాడు ఇండొనీషియా ప్రజలు హాలెండుతో స్నేహ పూర్వకంగా సహకరిస్తారనడానికి సందేహం లేదు."



పోట్సుడం నిర్ణయాలను ప్రాతిపదికగా తీసుకోవాలి

చైనా సమస్యను చర్చించాలి

విదేశాంగమంత్రుల సమావేశంలో మాలొటావ్

మాస్కో, మార్చి 10

జర్మనీ, ఆస్ట్రియాలతో శాంతి ఒడంబడికలను నిర్ణయించడానికి విదేశాంగమంత్రుల సమావేశం మాస్కోలో ఈసాయంత్రం ప్రారంభమయింది.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, సోవియటు విదేశాంగమంత్రులూ, సహాయమంత్రులూ, సలహాదార్లూ అంతా మొత్తం 24 మంది ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

సోవియటు విదేశాంగమంత్రి మాలొటావ్ ప్రారంభోపన్యాసంలో ఇలా అన్నాడు:

"మనం ఎదుర్కొంటున్న సమస్యలు సులభమయినవి కావు. కాని, సమష్టికృషికి మనకు చక్కని ప్రాతిపదికలున్నాయి. ముఖ్యంగా క్రిమియా, పోట్సుడం సమావేశాల్లో తీసుకున్న అతి ప్రధానమైన నిర్ణయాలు మనకెంతో తోడ్పడగలవు."

తరువాత బెవిన్ మాట్లాడుతూ, అతిథుల సౌకర్యంకోసం జరిగిన ఏర్పాటులకు సోవియటు ప్రభుత్వానికి కృతజ్ఞతను తెలిపాడు. విదేశాంగమంత్రుల సమావేశాల్లో మొదటిసారిగా పాల్గొంటున్న జార్జి మార్షలు (అమెరికా మంత్రి)కు సుస్వాగతమన్నాడు. తరువాత ఈ సమావేశానికి మాలొటావ్‌ను అధ్యక్షునిగా ఉండమని కోరాడు. అమెరికా, ఫ్రెంచిమంత్రులు ఈసూచనను బలపరిచారు. వంతుప్రకారం మంత్రులందరూ అధ్యక్షులుగా ఉండాలని సూచిస్తూ మాలొటోవ్ ఈవేళటి సభకు అధ్యక్షత వహించాడు.

కార్యక్రమ నిర్ణయం

'గత డిసెంబరులో న్యూయార్కులో నిర్ణయించిన కార్యక్రమాన్నే అనుసరించడానికి నిశ్చయించారు. దీనిప్రకారం జర్మనీకో పోట్సుడం నిర్ణయాలు ఎంతవరకు అమలు జరిగాయి, అనే విషయంపై కంట్రోలు కౌన్సిల్ రిపోర్టు ముందు చర్చకు వస్తుంది. (బ్రిటను అమెరికా అధికారుల పుణ్యమా అంటూ ఈ విషయంపై సంయుక్త నివేదిక తయారు కాలేదు.) ఆస్ట్రియా సమస్య చిట్టచివరకు వస్తుంది.

ప్రష్యా రాష్ట్రం రద్దు

జర్మన్ సామ్రాజ్యవాదానికి పుట్టినిల్లుగా ఉండిన ప్రష్యా రాష్ట్రాన్ని రద్దుచేయాలని మిత్రరాజ్య కంట్రోలు కౌన్సిలు ఏకగ్రీవంగా చేసిన నిర్ణయాన్ని ఈ సమావేశం ఆమోదించింది. ఈ రాష్ట్రభాగాలను ఇతరరాష్ట్రాల్లో కలిపివేస్తారు.

చైనా సమస్య

ఇతర రాజ్యాలు చైనాలో జోక్యం కలిగించుకో కూడదనీ, చైనాలో అంతర్యుద్ధం అంతమయి, ప్రజాతంత్ర ప్రభుత్వం నెలకొనేలా అగ్రరాజ్యాలు తోడ్పడాలని 1945 డిసెంబరులో బ్రిటను, అమెరికా సోవియట్ విదేశాంగమంత్రులు మాస్కోలో నిర్ణయించారు. సాధ్యమయినంత త్వరలో మిత్రరాజ్య సేనలు చైనాను పూర్తిగా ఖాళీ చేయాలని కూడా అప్పుడు నిర్ణయించారు. ఈ నిర్ణయం ఎంతవరకు అమలుజరిగింది అన్న విషయాన్ని కూడా ఇప్పుడు చర్చించాలని మాలొటావ్ సూచించాడు.

ఈ సూచనను సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నానని అమెరికామంత్రి మార్షల్ అన్నాడు ఈవిషయాన్ని చర్చించాలంటే సమావేశానికి చైనాప్రభుత్వాన్నికూడాఅహ్వానించాలనిఅన్నాడు. "1945 లో అనిర్ణయాలు తీసుకున్నప్పుడు చైనాను పిలవవలసిన అవసరం లేకపోయింది. ఆ నిర్ణయాలు ఎంతవరకు అమలు జరిగాయిఅని చర్చించడానికి చైనాను పిలవవలసిన అవసరం అసలే లేదు" అని మాలొటావ్ జవాబు చెప్పాడు. (తన కీలుబొమ్మ అయిన కొమింటాంగు ప్రభుత్వం ద్వారా అమెరికా తన ప్రవర్తనను సమర్థించుకో జూస్తూంది.)

మాలొటావ్ సూచనకు లిఖితమైన జవాబు రేపు ఇస్తానని మార్షల్ అన్నాడు.

యూరప్‌లో ఆక్రమణ సేనలను ఉంచడానికి కాలపరిమితిని నిర్ణయించాలని లోగడ బైరన్సు చేసిన సూచనను మార్షల్ మళ్ళా మళ్ళా ప్రతిపాదించాడు. (బ్రిటన్, అమెరికా అధీనంలోఉన్న పడమటి జర్మనీలో నాజీ నిర్మూలన కార్యక్రమం పూర్తికాలేదు. అది పూర్తికాకముందే ఆక్రమణ సేనలను తొలగించి అభివృద్ధి నిరోధకశక్తులకు సంపూర్ణ స్వేచ్ఛ నివ్వాలని ఈ సూచన ఉద్దేశం.) ఈ సూచనకు జవాబుచెప్పడానికి మాలొటావ్ 24 గంటల వ్యవధి కోరాడు.

సమావేశం రేపటికి వాయిదా పడింది.

పసిఫిక్ దీవులు

అమెరికా ధర్మకర్తృత్వ తీర్మానానికి బ్రిటన్ ఆక్షేపణ

న్యూయార్కు, మార్చి 8

ఇదివరకు జపాను మాండేటరీ పాలన క్రింద ఉండిన జపాను దీవులన్నిటినీ ఇకమీదట అమెరికా ధర్మకర్తృత్వం క్రింద ఉండాలంటూ అమెరికా ప్రభుత్వం భద్రతా సంఘం ఎదుట ఒక తీర్మానం పెట్టింది.

ఆ దీవులను అమెరికాలో భాగంగా పరిగణించకుండా, పరిపూర్ణ స్వాతంత్ర్య సాధనకు వాటికి తోడ్పడడానికీ; అవసరమైతే ధర్మకర్తృత్వాధికారాన్ని తొలగించగల అధికారం భద్రతాసంఘానికి ఇవ్వడానికీ అంగీకరిస్తే - ఈ తీర్మానానికి తమ ఆక్షేపణ ఏమీలేదని సోవియటు ప్రతినిధి స్పష్టం చేశాడు.

ఈవేళటి చర్చలో బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కాడోగన్ అమెరికా తీర్మానాన్ని ఆక్షేపించాడు. "న్యాయశాస్త్రరీత్యా ఆ దీవులపై అధికారం ఇంకా జపాను ప్రభుత్వానిదే.

జపానుతో శాంతి ఒడంబడికద్వారానే దీనిలో ఏదైనా మార్పు జరగాలి. ఆ ఒడంబడిక జరగకముందే ఈ తీర్మానాన్ని తేవడం అక్రమం" అని అతను వాదించాడు. అయినా సభ్యుల్లో ఎక్కువమంది అమెరికా తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు ఆమోదిస్తే మెజారిటీ నిర్ణయాన్ని తాము స్వీకరిస్తానన్నాడు.

భద్రతా సంఘానికి అధికారం ఇవ్వడానికి అమెరికా నిరాకరణ

అమెరికా ప్రతినిధి వారెన్ ఆస్టిన్ మాట్లాడుతూ సోవియట్ ప్రతినిధిచేసినసూచనలలో మొదటి రెండింటికి తన ప్రభుత్వం అంగీకరించగలదన్నాడు. "కాని, ధర్మకర్తృత్వ అధికారాన్ని మార్చడానికిగాని, రద్దుచేయడానికిగాని, భద్రతా సంఘానికి అధికారం ఉండాలన్న మూడవ సూచనను మేము అంగీకరించజాలము" అని ఖచ్చితంగా చెప్పాడు. భద్రతా సంఘ అధికారంపట్ల తమ చులకనభావాన్ని వెళ్ళగక్కాడు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE